



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 299 | ది. 8-2-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 299 | Date : 8-2-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |




- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం: సీఎం చంద్రబాబు




**అమరావతి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** "ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# చంద్రబాబు విజన్ అమోఘం...

## డబుల్ ఇంజిన్ సర్కారుకు ఆయనే నిదర్శనం: జితేంద్ర సింగ్

- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- సీఎం చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి చంద్రబాబే నిలువెత్తు నిదర్శనమని కితాబు
- అమరావతి నుంచే భారత్ క్వాంటమ్ ప్రస్థానం ప్రారంభమవుతుందని ప్రకటన
- రక్షణ, ఆరోగ్యం, కమ్యూనికేషన్ రంగాల్లో క్వాంటమ్ టెక్నాలజీ అత్యంత కీలకం



**అమరావతి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక అద్భుతమైన దార్శనికుడని, ప్రధాని నరేంద్ర మోదీ చెప్పే "డబుల్ ఇంజిన్" ప్రభుత్వానికి ఆయనే అసలైన నిదర్శనమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కొనియాడారు. చంద్రబాబు రేపటిలో జీవిస్తూ, ఎల్లుండి గురించి కలలు కంటారని ప్రశంసించారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం కేవలం ఒక భవన నిర్మాణానికి కాదని, భారతదేశ క్వాంటమ్ భవిష్యత్తుకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. చంద్రబాబు ముందుచూపు, పాలనా వేగాన్ని ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. "హైదరాబాద్‌లో అంతర్జాతీయ వైద్య సదస్సు నిర్వహించడానికి సరైన వేదిక లేనప్పుడు, హైటెక్ సిటీలోని కన్వెన్షన్ హాల్ గురించి తెలిసింది. అప్పుడే చంద్రబాబు దార్శనికత మాకు పరిచయమైంది. ఇప్పుడు ఏపీలో మరోసారి అదే వేగాన్ని చూస్తున్నాం. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ సైన్సెస్ ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం వచ్చాక కేవలం కొన్ని నెలల్లోనే అన్ని అనుమతులు లభించాయి. గత శనివారమే ఆ కేంద్రాన్ని జాతికి అంకితం చేశాం. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఎంత వేగంగా అభివృద్ధి జరుగుతుందో చెప్పడానికి చంద్రబాబే సరైన ఉదాహరణ" అని ఆయన వివరించారు. క్వాంటమ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరిస్తూ, భవిష్యత్తులో రక్షణ, భద్రత, ఆరోగ్యం, కమ్యూనికేషన్ వంటి రంగాల్లో ఇది విప్లవాత్మక మార్పులు తేనుందని జితేంద్ర సింగ్ అన్నారు. "సాధారణ కంప్యూటర్లతో పోలిస్తే క్వాంటమ్ కంప్యూటర్లు అత్యంత వేగవంతమైనవి. క్వాంటమ్ ఎన్‌క్రిప్షన్‌ను ఛేదించడం దాదాపు అసాధ్యం. దీనివల్ల మన దేశ భద్రత మరింత పటిష్టమవుతుంది. ఆరోగ్య రంగంలో, క్యాన్సర్ వంటి వ్యాధులకు రేడియేషన్ చికిత్స అందించేటప్పుడు, క్వాంటమ్ టెక్నాలజీతో కచ్చితంగా కణితి ఉన్న చోటే ప్రభావం చూపి, దుష్ప్రభావాలను నివారించవచ్చు" అని సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వివరించారు. ప్రధాని మోదీ దార్శనికతతో భారత్ నేడు జాతీయ క్వాంటమ్ మిషన్ ప్రారంభించిందని, అమెరికా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన నిలిచిందని మంత్రి గుర్తుచేశారు. ఈ మిషన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 6,000 కోట్లు కేటాయించిందని తెలిపారు. "రాబోయే ఎనిమిదేళ్లలో 1,000 ఫిజికల్ క్యూబిట్‌ల సామర్థ్యం గల క్వాంటమ్ కంప్యూటర్లను అభివృద్ధి చేయడం, 2,000 కిలోమీటర్ల పరిధిలో సురక్షిత క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. ఈ ప్రయాణంలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాజెక్ట్ కోసం ముఖ్యమంత్రి రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను చూసి తాను ఎంతో సంతోషించానని జితేంద్ర సింగ్ అన్నారు.

# ఇది ఒక భవనానికి పునాది కాదు... భవిష్యత్తుకు పునాది: నారా లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేయడం కేవలం ఒక భవనానికి పునాది రాయి వేయడం కాదని, క్వాంటం టెక్నాలజీ రంగంలో భారతదేశ భవిష్యత్ నాయకత్వానికి ఇక్కడే పునాది వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఇది సాధ్యమవుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**చరిత్ర పునరావృతం అవుతుంది..** ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "కొన్నేళ్ల క్రితం ప్రపంచం సాఫ్ట్‌వేర్ సేవల గురించి ఆలోచించడం మొదలుపెట్టినప్పుడు, ఒక దార్శనిక నాయకుడు 'హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ రాజధానిగా ఎందుకు మార్చకూడదు' అని ధైర్యంగా ప్రశ్నించారు. ఆ ఒక్క ప్రశ్న చరిత్రను మార్చేసింది. మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారత్‌కు వచ్చాయి, లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఒక నగరం రూపురేఖలే కాకుండా ప్రపంచంలో భారతదేశ స్థాయినే మార్చేసిన ఐటీ విప్లవం మొదలైంది.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, అరండల్‌పేట, శ్రీలలిత కెఎస్ఆర్ అపార్టుమెంటు, ఫ్లాట్ నెం.404 కాపురస్తురాలు ఖాదర్ బాషా గారి కుమార్తె షేక్ షబ్నమ్ అను నాపేరిట విజయవాడ పాస్‌పోర్టు కార్యాలయంలో ది.23-07-2019లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.టి3492304 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.29-11-2025వ తేదీన హైదరాబాద్ నుండి విజయవాడకు ఇల్లు మారే సందర్భములో జారివడిపోయినవి. వెంటనే ఇంటి పరిసరములలో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9121434530


# జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించండి

## -ఏ.పి.ఎం.పి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ డిమాండ్.



**నూజివీడు, ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్ అనంతరం వైద్య చికిత్స పొందుతున్న జర్నలిస్టు సుబ్బారావుని ఏపీఎంపీఏ నాయకులు మరియు స్థానిక పాత్రికేయులు పరామర్శించి ఆర్థిక సహకారం అందచేసి,అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.. ఈ సందర్భంగా శ్రీ రామ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత పాత్రికేయులకు నూతన అక్రెడిటేషన్ మంజూరు ప్రక్రియ రాష్ట్రంలో దాదాపు 70 శాతం పూర్తి అయిందనీ, మిగతా అర్హులైన జర్నలిస్టులకు ఈ నెల చివరీ లోపల అక్రెడిటేషన్ పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు." గతంలో లాగా కాక ఈసారి జర్నలిస్టులకు బస్ పాస్ సౌకర్యం 2027 వరకు ఒకేసారి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ మంజూరు ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునర్ధించాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ పరిమితి 25 లక్షలకు పెంచాలని, అదేవిధంగా జర్నలిస్టుల బీమా సౌకర్యం 10 లక్షలు నుంచి 25 లక్షలకు పెంచి ఆ స్కీములు పునరుద్ధరించాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ ఇళ్ళ స్థలాలు,ఇళ్ళ నిర్మాణాల విషయంలో గతంలో హామీ ఇచ్చిన హౌసింగ్, సమాచార మంత్రి శ్రీ పార్ధ సారధి ఆ హామీ నిలబెట్టుకునే విధంగా జర్నలిస్ట్ లకు సులభతరంగా ఇళ్ళ స్థలాలు మంజూరు అయ్యే విధంగా జీ. ఓ.విడుదల చేయాలని ఏ.పి.ఎం.పి. ఏ.నాయకులు కోరారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, న్యూఢిల్లీ, తెలంగాణలలో అమలులో ఉన్నవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా 20సం.ల అనుభవం కలిగిన జర్నలిస్టులకు నెలకు 15,000 ఇచ్చే విధంగా "పెన్షన్ స్కీమ్" అమలు చేయాలని శ్రీరామ్ కోరారు. గతంలో ఉన్నట్లు "జర్నలిస్టుల సంక్షేమ నిధి"కి 100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ,తద్వారా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పాత్రికేయ మిత్రులకు తగు ఆర్థిక భరోసా కల్పించాలని ఆయన కోరారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలు పునరుద్ధరణ జరగపోతే సహనం కోల్పోతున్న పాత్రికేయ వ్యవస్థ కు భరోసా కల్పించేందుకు ఏపీఎంపీఏ, అన్ని జర్నలిస్ట్ సంఘాల నాయకులతో కలిసి ఉద్యమ బాట పట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టు సుబ్బారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ భరోసా కల్పించిన వారిలో ఏ.పీ.ఎం.పీ. రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయబాబు,జిల్లా నాయకులు "వార్తా" శ్రీనివాస్, మాపర్తి జీవన్ తో పాటు నూజివీడు సీనియర్ జర్నలిస్టులు రవీంద్రారెడ్డి రతిష్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ మూడు ముక్కలు

- శేరిలింగంపల్లి, మల్కాజిగిరి, హైదరాబాద్ పేర్లతో కొత్తగా కార్పొరేషన్లు
- గ్రేటర్ హైదరాబాద్లో 6 కొత్త జోన్లు ఏర్పాటు
- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించనున్న ప్రభుత్వం
- ఆరుజోన్లకు పరిమితం కానున్న గ్రేటర్ హైదరాబాద్

**(ఇస్కా రాజేష్ బాబు, వార్తా ప్రభ ప్రత్యేక ప్రతినిధి)** జీహెచ్ఎంసీ మూడు ముక్కలు .కానుంది. శేరిలింగంపల్లి, మల్కాజిగిరి, హైదరాబాద్ పేర్లతో కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10న మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి.




వాటి పేర్లు ఏంటి ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్ నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది.

**17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన :** భాగ్యనగరంలో 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.

**జనాభా 1.34 కోట్లు :** పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి. గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

**హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా :** రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

# ఎమ్మెల్యే సౌమ్య చిత్రపటానికి పాలాభిషేకం

● 50 లక్షల నాబార్డు నిధులతో డివిఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం ● ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన దుగ్గిదేవి గోపికృష్ణ, వార్డు ప్రజలు



**నందిగామ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** పట్టణ శివారు అనాసాగరం డీవీఆర్ కాలనీలో రూ.50 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం జరిగేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చిత్ర పటానికి శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ వార్డ్ ప్రజలతో కలిసి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా దుగ్గిదేవి గోపికృష్ణ మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోటి నాలుగు లక్షల రూపాయల ఇంటి పనులు బకాయిలు వసూలుకు విశేష కృషి




**విస్సన్నపేట,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రం డెవలప్డ్ గ్రామపంచాయతీ గత 15 సంవత్సరాలుగా నగరపాలిక జాబితాలో ఉన్న విస్సన్నపేట ఇంటి పన్నులు వసూళ్లలో రేయి అనకా పగలు అనక చలి వాన ఎండ అని ఆలోచించకుండా రికవరీ క్యాంపు నిర్వహిస్తున్నామని అయినా ప్రజలు కరుణించట్లేదని ఉద్యోగులు అనుకుంటున్నట్లు సర్వత్రా వినిపిస్తుంది. సుదీర్ఘకాలంగా ఇంటి పన్నులు కట్టకుండా వాయిదాలు వేస్తున్న వారు కొందరు ఉన్నారని పెద్దపద్దులు ఉన్నవారు సంబంధిత సొమ్మును జమ చేస్తే సగం వసూలు అయినట్లేనని బిల్ వసూలు చేసే నిర్వాహకులు అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక కుటుంబం నడవాలంటే కూడు గూడు గుడ్డ అవసరమని ఆ తరువాతే ఇతర విలాసవంతమైన అవసరాలని అలాంటిది భర్త లేక భార్య కానీ కూలి పనికి వెళ్తేనే తమ కుటుంబానికి ఆహారం అందుతుందని సరైన దుస్తులు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఉంటుందని అదేవిధంగా పిల్లలకు బడికి పంపే పరిస్థితి కూడా ఉంటుందని కనపడని ఖర్చులు ఎన్నో ఉంటాయని అవి అన్ని బయటకు చెప్పుకునేవి కావని అలా అని సొంత ఇల్లు ఉన్నవారు ఇంటి పన్ను కడితేనే గ్రామపంచాయతీ పురోగమనశీలో సేవలు అందించగలదని కనుక ప్రతి ఒక్కరు ఐ లవ్ మన విసన్నపేట నినాదంతో మన ఊరిని మనం ప్రేమిస్తూ మనకోసం కష్టపడే పారిశుధ్య కార్మికులకు నీరు వీధిలైట్లు డ్రైనేజీ హెల్త్ తదితర సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు ఇంటి పన్ను కట్టాలని వారు పన్నులు కడితేనే జీతాలు అందించే పరిస్థితి ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నట్లు పలుచోట్ల వినిపిస్తుంది.

# ఆక్వా రైతులకు నీటి నాణ్యత... మేత యాజమాన్య పద్ధతులపై శిక్షణ.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారి ఆధ్వర్యంలో "చేపలు, రొయ్యల చెరువులలో నీటి నాణ్యత మరియు మేత యాజమాన్యం" పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామం లో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ చేపల చెరువులు తయారీ, నీటి నాణ్యత పరీక్షలు, మేత యాజమాన్యం, చెరువులలో సహజ ఆహారం పెంపొందించటానికి తీసుకోవలసిన మెళకువలపై ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు. మత్స్య అభివృధి అధికారి శేఖర్ మాట్లాడుతూ మత్స్య కార సభ్యులు క్రమం తప్పకుండా సంఘ సమావేశాలకు హాజరై యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. చేపల, రొయ్యల పెంపకంలో శాస్త్రవేత్తలు సూచించే మెళకువలు పాటించాలని తద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ నరేంద్ర కుమార్ మాజేరు, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి ని సన్మానించిన టిడిపి నాయకులు



**కంకిపాడు / పెనమలూరు,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ జిల్లా అధికార ప్రతినిధిగా ప్రమాణ స్వీకారం పదవి బాధ్యతలు చేపట్టినందుకు. కంకిపాడు టీడీపీ అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు చాలువాది గురవ య్య రాజా, యూనిట్ ఇంచార్జి కాకుమాను రమేష్, మండల SC సెల్ ఉపాధ్యక్షులు దాసరి హనుమంతరావు హరికృష్ణ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆ డాక్టర్ హస్తవాసికి పాతికేళ్లు...

● ఒక్కసారైనా డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు వైద్యం పొందాల్సిందే... ●25ఏళ్లగా సొంత గడ్డకు ఉచిత వైద్య సేవలు... ● 2లక్షల మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం...







**గుడ్లవల్లేరు,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఆ డాక్టర్ హస్తవాసికి పాతికేళ్లు. ఒక్కసారైనా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు వైద్యం ఎవరైనా పొందాల్సిందే. వైద్యో నారాయణో హరి అని పెద్దలు అంటారు. వైద్య రంగంలో దేశ స్థాయిలోనే ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌గా ఖ్యాతి గడించినా...ఆయనకు తప్తి లేదు. పుట్టిన తన సొంత గడ్డకు ఉచిత వైద్య సేవలు చేయాలన్న ఉద్దేశ్యంతో వైద్య శిబిరం కోసం ఒక భవనాన్ని కూడా నిర్మించారు. తనతో పాటు ఎంతోమంది వైద్య రంగంలో హస్తవాసి గల వైద్య నిపుణులను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తీసుకొచ్చారు. వారితో తమ ప్రాంత ప్రజలకే గాక ఉమ్మడి కష్ణాజిల్లాతో పాటు ఏపీ, తెలంగాణాలోని లక్షలాది మంది రోగులకు తన ఉచిత వైద్య సేవలతో అందరి మన్ననలను పొందారు ఆ డాక్టర్. వైద్యం కోసం వచ్చి...ఆ జబ్బును నయం చేసుకుని ఆయనకు దణ్ణం పెట్టని వారుండరు అంటే అతిశయోక్తి కాదు. ఆయన ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరం 1999లో ప్రారంభమైంది. అప్పట్నించి 25ఏళ్ల పాటు 2లక్షల మందికి పైగా రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య సేవలను అందించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ, షుగర్, బీపీ, ఆస్తమా, కీళ్లు, నడుము, మెడ నొప్పులు, అరకాళ్లు, అరచేతుల మంటలు, మల బద్ధకం, కామెర్లు, గుండె సంబంధ వ్యాధులు, కడుపు ఉబ్బరం, కిడ్నీలో రాళ్లు, తలనొప్పి, మానసిక వైద్యం, చర్మ వ్యాధులు, జుట్టు సంబంధ రుగ్మతలు, దంత, నేత్ర, శుక్లాలు, క్యాన్సర్లు, సంతాన లేమి ఒకటేమిటి మరెన్నో రుగ్మతలకు వందలాది మంది ప్రముఖ డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నారు డాక్టర్ వెంకట్రావు. పాతికేళ్ల పాటు వైద్య సేవలు అందిస్తున్న ఆయన్ను ఎంతోమంది వందల సార్లు సన్మానించారు. ఆయనకు ఎంతోమంది రోగులు తమ జబ్బులను తగ్గించినందుకు కాళ్లను మొక్కి తమకు ఆరోగ్యం ప్రసాదించిన దేవుడిగా మొక్కారంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదని చెప్పాలి.

**ఉచిత వైద్యంలో పేదలకే ప్రాధాన్యత...**
-- డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు,
రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు



పాతికేళ్ల నా సొంత గడ్డపై అందించిన ఉచిత వైద్య సేవా ప్రస్థానంలో పేదలకు ఎక్కువ ప్రాధాన్యత దక్కింది. పేదలు, మధ్య తరగతి ప్రజలతో ఎక్కువగా నేను మమేకం అవ్వటంతో వైద్యానికి ఇక్కడికే ఎక్కువగా చొరవగా వచ్చి తమ రుగ్మతలకు వైద్య పరిష్కారం పొందుతారు. ఆపదలో ఉన్న వారికి వైద్య సాయం అందించటం అదష్టంగా భావిస్తాను. అందుకే ఇంత కాలం సేవలు అందించాం. అలాగే ఈ పాతికేళ్ల వైద్య సేవా ప్రస్థానంలో ఎంతగానో సహకరించిన వైద్య యూనీవర్సిటీలు, మెడికల్ కాలేజీలు, సూపర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్స్ యాజమాన్యాలు, ఎంతోమంది డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ జిల్లా పోలీస్ వార్షిక క్రీడోత్సవాలకు ఘన ప్రారంభం




**కాకినాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ వార్షిక క్రీడోత్సవాలను (ూాఅఅబ్భుశ్రీ ాజూశీతీం వీవవ్) జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ వార్షిక క్రీడోత్సవాలలో కాకినాడ సబ్ డివిజన్, పెద్దాపురం సబ్ డివిజన్, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ మరియు హోమ్ గార్డ్స్ యూనిట్ల నుంచి పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది నాలుగు విభాగాలుగా పోటీల్లో పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులు జిల్లా ఎస్పీకి మార్చ్ పాస్ట్ ద్వారా గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ క్రీడా జెండాను ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. కాకినాడ ట్రాఫిక్--1 ఇన్స్పెక్టర్ రమేష్ కి క్రీడా జ్యోతిని అందజేయగా, ఆయన జ్యోతిని అందుకొని తదుపరి రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ మూర్తికి అందజేశారు. అనంతరం డీఎస్పీ (ఏఆర్) వి.జి. శ్రీహరి రావు క్రీడా జ్యోతిని స్వీకరించి, చివరిగా క్రీడా జ్యోతిని తిరిగి జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోలీస్ విధుల్లో ప్రతిరోజూ ఎదురయ్యే పని ఒత్తిడి కారణంగా ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గే అవకాశం ఉంటుందని, ఇలాంటి క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం మరియు క్రీడా స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. గెలుపు--ఓటములు సహజమని, అందరూ స్పోర్టివ్ స్పిరిట్‌తో పాల్గొనాలని సూచించారు. అనంతరం జిల్లా పోలీస్ వార్షిక క్రీడోత్సవాలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మొదటగా 800 మీటర్ల పరుగు పందెం (పురుషుల విభాగం)ను జిల్లా ఎస్పీ గారు స్టార్టర్ పిస్టల్ ద్వారా ప్రారంభించారు.

**విజేతల వివరాలు.. 800 మీటర్ల పరుగు పందెం (పురుషుల విభాగం): ప్రథమ స్థానం :** పీసీ--4445 పి. కృష్ణారెడ్డి (కాకినాడ సబ్ డివిజన్) **ద్వితీయ స్థానం :** హెచ్‌జీ--333 డి. రాజేష్ (హోమ్ గార్డ్స్ విభాగం) **తృతీయ స్థానం :** రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కె. సురేష్ (డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్)

**200 మీటర్ల పరుగు పందెం (మహిళల విభాగం): ప్రథమ స్థానం :** ఏఆర్ డబ్ల్యూపీసీ--4708 జి. అలేఖ్య (డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్) **ద్వితీయ స్థానం :** డబ్ల్యుహెచ్‌జీ--1383 పి. లోవకుమారి (కాకినాడ సబ్ డివిజన్) **తృతీయ స్థానం :** డబ్ల్యుహెచ్‌జీ--1211 వై. గౌరి (పెద్దాపురం సబ్ డివిజన్)

**100 మీటర్ల పరుగు పందెం (పురుషుల విభాగం): ప్రథమ స్థానం :** హెచ్‌జీ--189 పి. దేవుడు (హోమ్ గార్డ్, కాకినాడ) **ద్వితీయ స్థానం :** పీసీ--4745 సి.హెచ్. చిట్టిబాబు (డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్) **తృతీయ స్థానం :** పీసీ--4925 పండు దొర (కాకినాడ సబ్ డివిజన్) విజేతలను జిల్లా ఎస్పీ అభినందించి బహుమతులు అందజేశారు. ఈ క్రీడోత్సవాలలో ఇంకా లాంగ్ జంప్, హై జంప్, కబడ్డీ, సెటిల్ బ్యాడ్మింటన్, షాట్‌పుట్, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరి రాజు, కాకినాడ ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావుతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ యానివర్సరీ సంబరాలు







**విస్సన్నపేట,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విస్సన్నపేట శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ 79 వ యానివర్సరీ కార్యక్రమ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, లయన్ జగ్గవరపు రంగారెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు కంభంపాటి బద్రీనాథ్, హై స్కూల్ చైర్మన్ పలగాని పుల్లారావు కోఆప్షన్ నెంబర్ నాగరాజు తదితరులు పాల్గొనగా హై స్కూల్ హెచ్ఎం రంగా శోభారాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివైఇఓ ఏ శ్యామ్ సుందరావు పాల్గొన్నారు. డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు క్రమశిక్షణ నడవడిక మెరిట్ మార్కులు తదితరాలను మేళవిస్తూ ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తమ ప్రతిభా పాటవాలను ఇప్పటివరకు ప్రదర్శించిన ఒక విద్యార్థికి ఒక విద్యార్థినికి 50,000 చొప్పున పదవ తరగతి పరీక్షలకు ముందే లక్ష రూపాయలు అందిస్తానని అదే విధంగా ఆరవ తరగతి నుండి ప్రస్తుత పదవ తరగతి వరకు ఇదే హై స్కూల్ లో చదువుకునే విద్యార్థులలో నాడు ఆరవ తరగతిలో పూర్ స్టూడెంట్ గా ఉండి నేడు పదవ తరగతిలో ఉన్న విద్యార్థిని విద్యార్థులలో ఆనాటి కన్నా అంటే ఐదు సంవత్సరాలలో మెరిట్ సాధించిన పదవ తరగతి బాలుడు ఒకరికి మరియు బాలికకు 60000 చొప్పున ఇద్దరికీ (1,20,000) ఇస్తానని సెలెక్ట్ చేయవలసిందిగా యాజమాన్యాన్ని కోరారు. ప్రతి ఒక్కరూ ఇష్టంగా చదువుకొని కన్నవారికి ఉన్న ఊరుకు మన పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమానంతరం వివిధ ప్రోగ్రామ్స్ లో విజేతలైన వారికి డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, లయన్ జే రంగారెడ్డి, బద్రీనాథ్ తదితరులు బహుమతి ప్రధానోత్సవం చేశారు. దాతల మాజీ హెచ్ఎం దివంగత సంకాపుల్లయ్య కుమారుడు లక్ష్మణరావు, దాత అత్తులూరి కుటుంబరావు కుమారుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈవో శ్యామ సుందర రావు, ఎంఈఓ శంకరరావు లను పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో సన్మానించారు.

# హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా బదులు అవగాహన..



**నూజివీడు రూరల్,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** నూజివీడు రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐలు జ్యోతి బాసు లక్ష్మణ్ బాబులు వినూత్న చొరవ హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా బదులు అవగాహన. అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించినా పోలీసులు నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ పోలీసులు రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. నూజివీడు మండలం తొక్కులూరు సెంటర్ లో రూరల్ ఎస్ఐలు జ్యోతి బాసు మరియు లక్ష్మణ్ బాబులు వాహన తనిఖీలు నిర్వహించారు. జరిమానా కాదు.. ప్రాణ రక్షణే ముఖ్యం సాధారణంగా హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానాలు విధించడం సహజం. అయితే, నూజివీడు రూరల్ ఎస్ఐలు ఒక అడుగు ముందుకు వేసి, కేవలం జరిమానా తో సరి పెట్టకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి అక్కడికక్కడే కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించక పోవడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించి, వారిచేత తక్షణమే హెల్మెట్ల ను కొనుగోలు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు జ్యోతి బాసు, లక్ష్మణ్ బాబులు మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదు అది ప్రాణ రక్ష అని ద్విచక్ర వాహనదారులు తలపై హెల్మెట్ ధరించడం భారం అని భావించకూడదు. అది మీ ప్రాణానికి శ్రీరామ రక్ష వంటిది. ప్రమాదం జరిగి నప్పుడు తలకు తగిలే చిన్న దెబ్బ కూడా ప్రాణాంతకం కావచ్చు, ఆ సమయంలో హెల్మెట్ మిమ్మల్ని కాపాడుతుంది. వాహనాలు నడిపే సమయాలలో కుటుంబ బాధ్యత గుర్తుంచుకోండి మీరు వాహనంపై బయటకు వెళ్ళినప్పుడు, మీ క్షేమం కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద వేచి ఉంటారు. ఏదైనా అపశ్రుతి జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది. మీ కోసం కాకపోయినా, మీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి. ప్రమాదాలకు గురవు తున్న వారిలో అత్యధిక శాతం యువతే ఉంటున్నారు. సరైన రక్షణ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు గాలి లో కలిసి పోతున్నాయి. వేగాన్ని తగ్గించి, రక్షణ కవచమైన హెల్మెట్‌ను విధిగా ధరించాలి. పోలీసుల ఈ వినూత్న తీరుపై స్థానికులు మరియు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం శిక్షించడం లక్ష్యంగా పెట్టు కోకుండా, తమ ప్రాణాల పట్ల శ్రద్ధ వహించి హెల్మెట్ కొనుగోలు చేయించిన పోలీసుల పనితీరును పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీ సీట్లకు బ్రోచర్ విడుదల



**నందిగామ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాల స్కూల్ యాజమాన్యం వారు 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లకు (బాలికల నుంచి మాత్రమే) దరఖాస్తులు ఆహ్వానిస్తూ పాఠశాల సిబ్బందితో కలిసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఐదవ తరగతి, 6వ, 7వ, 8వ, 9వ, 10వ తరగతులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ యాజమాన్యం తెలిపింది. అప్లికేషన్ ఫీజుగా 100 రూపాయలు నిర్ణయించినట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే తేదీలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు చివరి తేదీగా పేర్కొన్నారు. ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశ పరీక్ష మార్చి 1న నిర్వహించనున్నట్లు, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష మార్చి 2న జరగనున్నట్లు తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ముప్పాళ్ళ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గారిని 9704550065 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత కలిగిన నిత్యావసర వస్తువులు అందించాలి



**రాజోలు,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఆహార భద్రత చట్ట ప్రకారం ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక ధరల డిపోల ద్వారా రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులకు సరైన తూనికలు కొలతలతో నాణ్యత కలిగిన నిత్యా వసర వస్తువులు అందిం చాలని, అవకతవకలకు పాల్పడిన డీలర్లపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ హెచ్చరించారు. శనివారం మల్కిపురం మండలం లక్కవరం షాపు నెంబర్ 18, 19 ,20 లను విశ్వేశ్వరాయపురంలోని షాపు నెంబర్ 33 చౌక ధరల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారులకు సరైన బరువు,నాణ్యమైన సరుకులు అందుతున్నాయా లేదా అనే అంశాలపై విస్తృత తనిఖీలు నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. తనిఖీల సంద ర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సమర్థవంతం నిర్వహించాలని ఆదేశిం చారు. నిబంధనల ఉల్లంఘనలు,రికార్డుల నిర్వహణలో లోపాలు గమనించి వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. నిబంధ నలకు విరుద్ధంగా వ్యవ హరించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. లబ్ధిదారులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా, సమయానికి,పూర్తి పరిమాణంలో నాణ్యమైన సరుకులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు కార్డుదారులు కూడా ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉన్నచో క్యూ ఆర్ కోడ్ లేదా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవం తంగా అమలు చేయడానికి ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధర దుకాణాల నిర్వ హణ తనిఖీలు డీలర్ల పారదర్శకత, సరుకు నాణ్యత, సకాల పంపిణీపై దృష్టి పెడతాయన్నారు. ఈ తనిఖీల్లో ఇ-పిఒఎస్ డివై స్‌లు, బియ్యం నాణ్యత,రేషన్ కార్డుదారుల ఫీడ్ బ్యాక్ అంశాలను తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు చౌకధరల్లో నాణ్యమైన సరుకులు అందేలా కట్టుబడి ఉందన్నారు. ఇ-కెవైసి ఆధార్ లింకింగ్, పిఒఎస్ లాంటి డిజిటల్ వ్యవస్థలు పారదర్శకతను ఇటీవల మరింత పెంచాయన్నారు. డీలర్లు ఈ విధానాలను 100% పాటించాలన్నారు. రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా,నెలవారీ తనిఖీలు చేపట్టాలని మండల అధికారులు, ఏఎస్ఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు ఆధార్ లింకింగ్,ఫ్యూజన్ ఫింగర్ స్కానింగ్‌లో లోపాలు,సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ లేకపోవడం లేదా పని చేయకపోవడం అం శాలు గూర్చి ఆరా తీశారు. ఏవైనా లోపాలు గమనిం చబడితే సంబంధిత డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు.

## సిటిజన్ కాలనీ ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది

**కాంగ్రెస్ నేత మిరియాల ప్రీతమ్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ ప్రజల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలనీల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా సిటిజన్ కాలనీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.కాలనీ వాసులు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన మిరియాల ప్రీతమ్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## ఒకినావా ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట!!

- జాతీయ కరాటే పోటీల్లో రెడ్ డ్రాగన్ విద్యార్థుల ప్రభంజనం
- కుమితే విభాగంలో ధన్య షారోన్ అసాధారణ ప్రతిభ
- విజేతలకు షిహాన్ మొండయ్య అభినందనలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)** విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించిన 28వ ఒకినావా నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో రెడ్ డ్రాగన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీలలో ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిని ధన్య షారోన్ కుమితే విభాగంలో అసాధారణ ప్రతిభ కనబరిచి పతకాన్ని సాధించడమే కాకుండా, వరల్డ్ రికార్డును నెలకొల్పి అందరి ప్రశంసలు అందుకుంది. ఇదే వేదికపై సెన్సే అమృత్ సాయి అంతర్జాతీయ గోల్డ్ మెడలిస్ట్ (మలేషియా)గా గౌరవించబడటంతో పాటు, శిక్షణ, మెంటార్‌షిప్‌లో ఆయన కనబరిచిన శ్రేష్ఠతకు గాను 'బెస్ట్ కోచ్' అవార్డును దక్కించుకున్నారు. కేవలం కరాటేలోనే కాకుండా సాహస యాత్రల్లోనూ సత్తా చాటుతూ, సముద్ర మట్టానికి 4,250 మీటర్ల ఎత్తులో ఉన్న పాతల్సు శిఖరాన్ని కేవలం 17 గంటల్లో అధిరోహించి నేషనల్ మౌంటెనీర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ డ్రాగన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు షిహాన్ మొండయ్య మాట్లాడుతూ... ..ధన్య షారోన్, సెన్సే అమృత్ సాయిల క్రమశిక్షణ, అంకితభావం సంస్థకు ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తీసుకువచ్చాయని కొనియాడారు. వారి విజయాలు తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలుపుతూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నేత ఎండి అన్వర్ షరీఫ్ విస్తృత ప్రచారం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ప్రచారం కొనసాగుతోంది.ఈ ప్రచార కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం సీనియర్ నాయకులు ఎండి.అన్వర్ షరీఫ్ పాల్గొని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి.అన్వర్ షరీఫ్ మాట్లాడుతూ,ప్రజాసమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.మున్సిపాలిటీల అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, పేదలు-మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.జిన్నారం ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే సరైన ఎంపిక అని ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆమనగల్ లో కాంగ్రెస్ ప్రచారానికి ప్రజల ఆదరణ "

**- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి .**



**ఎల్బీనగర్ /వార్తాప్రభ (ఫిబ్రవరి 7):** ఆమనగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తో కలిసి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఇంటింటా పర్యటిస్తున్న ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, యువత ఉత్సాహంగా తోడై ముందుకు నడిచింది. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు చేయి గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,స్థానిక ప్రజలు ,కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు

# ఐటీఐలో చట్టాలపై అవగాహన సదస్సు!!

- న్యాయ హక్కులపై విద్యార్థులకు దిశానిర్దేశం
- మహిళల రక్షణ, రాజ్యాంగ హక్కులపై నిపుణుల ప్రసంగం
- పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు
- చట్టాలపై పట్టు సాధించాలని విద్యార్థులకు పిలుపు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో శనివారం విద్యార్థుల కోసం లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ (చట్టపరమైన అవగాహన కార్యక్రమం) నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు విచ్చేసి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. వారితో పాటు అడ్వకేట్ జీవన్ గౌరీ, ప్యానెల్ లాయర్ గుడికందుల భూమయ్య అలాగే రామగుండం సబ్ ఇన్‌స్పెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని న్యాయ హక్కులు, మహిళల రక్షణ చట్టాలు, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన కీలక అంశాలను తెలుసుకున్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని, ఈ కార్యక్రమం ద్వారా వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడిందని కళాశాల ప్రిన్సిపాల్ ఇ. సురేందర్, వైస్ ప్రిన్సిపాల్ పి. విద్యాసాగర్ రెడ్డి తెలియజేశారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను చట్టబద్ధంగా ఎలా ఎదుర్కోవాలో నిపుణులు వివరించారు. ఈ అవగాహన సదస్సు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. చట్టాల పట్ల ప్రతి విద్యార్థి కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని న్యాయమూర్తి సూచించారు. చివరగా కృతజ్ఞతా వందనంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ మోసం!!

- అభివృద్ధికి పాతర....కూల్చివేతలు
- కార్పొరేటర్ అభ్యర్థి లావణ్యను భారీ మెజారిటీతో గెలిపించండి
- పారిశ్రామిక ప్రాంత ప్రగతి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- మాజీ ఎమ్మెల్యే చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)** పారిశ్రామిక ప్రాంత ప్రగతి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ పరిధిలో ఆ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జంజర్ల లావణ్య బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ........ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని, అభివృద్ధిని గాలికొదిలేసి కేవలం కక్షసాధింపు రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని వారు దుమ్మెత్తిపోశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రగతి బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమైందని గుర్తు చేస్తూ, లావణ్యను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలని ఓటర్లను అభ్యర్థించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన శాస్తి జరుగుతుందని, కారు గుర్తుకే ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యకర్తల కేరింతల మధ్య సాగిన ఈ సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మౌలిక సదుపాయాల కల్పన కు పెద్ద పీట

**ఏం.ఎల్. ఏ.గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ.10 కోట్ల 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రాం వాటర్ డ్రెయిన్,సీసీ రోడ్లు,స్పోర్ట్స్ థీమ్ పార్క్,కమ్యూనిటీ హాల్,బంజారా స్మశాన వాటిక, అవుట్‌డోర్ ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని,ప్రతి కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీ వాసులు అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి-12, అఖిల భారత సమ్మె

**జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ, సిఐటియు నాయకులు నాగేష్ అధ్యక్షతన కార్మిక, ప్రజా సంఘాల సమావేశం.**



**జవహర్ నగర్, ఫిబ్రవరి 07: (వార్తా ప్రభ)** మతతత్వ కార్పొరేట్, పెట్టుబడి దారి శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా ప్రధాని మోదీ బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2026, ఫిబ్రవరి-12, గురువారం రోజున జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయవలసిందిగా జవహర్ నగర్ లోని అన్నివర్గాల ప్రజలకు వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక, ఇతర ప్రజా సంఘాలకు చెందిన నేతలు పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం జవహర్ నగర్ జీహెచ్ఎంసి పరిధిలో గల మహంకాళి కమాన్, త్రివేణి మెన్స్ హాస్టల్, బాలాజీనగర్ లో ఫిబ్రవరి-7, శనివారం రోజున సిఐటియు నాయకులు నాగేష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. గద్దం సదానందం (సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్, టియుసిఐ), పి.శివబాబు(సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ, ఐ.ఎఫ్.టి.యు), దర్శనం యాదగిరి, ఏ.ఎల్లయ్య (సిపిఐ, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం), కె.వెంకటాద్రి( సిపిఎం, సిఐటియు), వై.మల్లేష్ (ఏ.ఐ.ఎఫ్.టి.యు.), మహ్మద్ పాషామియా(ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ), జావేద్ (భహుజన రక్షణ సమితి), అల్లూరి సావిత్రి(సిఎంఎస్), విజయ,వనజాక్షి(ఐద్వా), పి.సునీత (సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, పిఓడబ్ల్యూ-విముక్తి), షేక్ షావలి (ఇఫ్టు) తదితరులు ఈపై సమావేశంలో పాల్గొన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమలు పరచడం కార్మికవర్గానికి తీవ్ర హానికరమని గద్దం సదానందం ఎత్తిచూపారు. కంపెనీ యజమానులకు, పెట్టుబడి దారులకు లాభదాయ కరమైన ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలను, చట్టాలను వెంటనే విడనాడాలని పి.శివబాబు డిమాండ్ చేశారు. దేశానికి అన్నంపెట్టె రైతు వ్యతిరేక చట్టాల అమలులో వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ మయం చేసే కుట్రలోనే బాగం అని దర్శనం యాదగిరి స్పష్టం చేశారు. ఇది దేశ ప్రజల ఆహారభద్రతకు పెను ప్రమాదకరమని, ఇలాంటి రైతు, ప్రజా వ్యతిరేక చర్యలను యావత్ ప్రజానీకం ముక్త కంఠంతో తిప్పి కొట్టాలని షేక్ షావలి పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు-2025, రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై సంఘటితంగా పోరాడాలని వెంకటాద్రి కోరారు. ఉద్యోగ, ఉపాధి భద్రతకు, 8 గంటల పనివిధానం అమలుకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, కనీస వేతనాల పెంపుదలకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని వై.మల్లేష్ అన్నారు. మణువాద బ్రాహ్మణీయ, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని అల్లూరి సావిత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పై డిమాండ్లతో పాటు స్థానిక అసంఘటిత కార్మిక హక్కుల పరిరక్షణ, మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు ఐక్య ఉద్యమాల్లో బాగస్వామ్యం కావల్సిన అవసరాన్ని పి.సునీత గుర్తుచేశారు.ఫిబ్రవరి-12 న బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రధాన రహదారుల గుండా ఇందిరా పార్కు వరకు రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో జరిగే వేలాదిమందితో జరిగే బారీ కార్మిక, వ్యవసాయ కార్మికుల ప్రదర్శనకు జవహర్ నగర్ జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న అన్నివర్గాల ప్రజలు, ప్రజాస్వామిక ఉద్యమశక్తులు కదిలిరావాలని ఈపై సమావేశాన్ని పురస్కరించుకుని పిలుపునిచ్చారు.

## హస్తం మన నేస్తం -కల్వకుర్తి,ఆమనగల్ అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం.

**నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్.**



**ఎల్బీనగర్ /వార్తాప్రభ (ఫిబ్రవరి 7):** కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నాగర్ కర్నూలు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్, ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందన్నారు. బిఆర్ఎస్--బీజేపీ చీకటి ఒప్పందాలతో ప్రభుత్వంపై అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తోందని, మహిళలకు వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల నెరవేర్చుతున్నామని తెలిపారు. ఆమనగల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కాబోతుందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఘనంగా భాగ్యనగర్ మహిళా సంఘం ప్రమాణ స్వీకారోత్సవం.

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.**





**ఎల్బీనగర్/ వార్తప్రభ (ఫిబ్రవరి 7):** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ సమీపంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో భాగ్య నగర్ మహిళా సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు మహిళల సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు గతంలో పేద మహిళలకు ఉచిత వివాహాలు, వికలాంగులకు ట్రైసైకిళ్లు అందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళా సంఘాలు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల కాలనీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి .



**ఎల్బీనగర్/ వార్తా ప్రభ ( ఫిబ్రవరి 7):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తిరుమల కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పదవీకాలం ముగింపునకు చేరువవుతున్నప్పటికీ ప్రజలతోనే ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ గారు తెలిపారు. నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

**శారదా నగర్ అభివృద్ధికి కట్టుబడ్డి ఉన్నానన్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి:** హయత్ నగర్ డివిజన్‌లోని శారదా నగర్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారిని కలిశారు. కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సౌకర్యాలు, పెండింగ్ సమస్యలపై చర్చించారు. ప్రజల విశ్వాసమే తన బలమని, శారదా నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో కాలనీ మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఒడిశా ఘన సంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా మేళ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ):** ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా--2026 రెండో రోజు ప్రముఖుల హాజరుతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ బి.పి.ఆచార్య, అపోలో ఆసుపత్రుల సీనియర్ హృదయ వైద్యుడు డా.సునీల్ స్వైన్,కిమ్స్ ఆసుపత్రుల సీనియర్ న్యూరో శస్త్రచికిత్స నిపుణుడు డా.మనస్ పాణిగ్రాహి,సెల్ఫ్ సంస్థ వ్యవస్థాపకుడు సిద్దార్థ మోహంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మేళాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.నాద్బేద్ బృందం ప్రదర్శించిన కథక్ నృత్యం, మహిళల గ్రూప్ ర్యాంప్ వాక్, నృత్యపురి ఫోక్ డాన్స్,డీఆర్‌డీఓ మహిళల బృందం సంబల్పురి నృత్యం,అమృత బేహెరా గానం,బనిశ్రీ కళా కేంద్రం గిరిజన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ మేళాలో 30కి పైగా హస్తకళ స్టాళ్లు,20 ఒరిజినల్ ఒడియా ఆహార స్టాళ్లు ఏర్పాటు చేయగా,ఒడిశా సంప్రదాయ కళలు,రుచికరమైన వంటకాలు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.ఒడిశా ఘన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ మేళా నిలిచింది.



# ఎడిటోరియల్

## మూడేళ్ళకు ముందే రాజుకున్న కాక

రాజకీయాలు అంటే ఒకప్పుడు ఎన్నికల వేళలో ఆవేశకావేశాలు కనిపించేవి. వారూ వీరూ అలా శిబిరాలుగా మోహరించి మాటల యుద్ధానికి సిద్ధపడేవారు. అది కూడా నోటిఫికేషన్ వచ్చి ఎన్నికలు జరిగేంతవరకూ మాత్రమే. గట్టిగా అంటే ఒక నెల రోజులు అనుకోవచ్చు. కానీ గత కొంతకాలంగా రాజకీయం ట్రెండ్ మారుతోంది. ఎన్నికల నుంచి ఎన్నికలు అన్న విధానం అమలు అవుతోంది. ఉమ్మడి ఏపీకి వైఎస్సార్ కాంగ్రెస్ సీఎం గా ఉండగా 2009లో ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ కి ఏపీ అసెంబ్లీలో బొటాబొటీ సీట్లు దక్కాయి. ఆ తర్వాత పార్టీ వారితో మాట్లాడుతూ వైఎస్సార్ 2009 అయిపోయింది, ఇక 2014 మీద అందరూ ఫోకస్ పెట్టాలి, పూర్తి స్థాయిలో పనిచేయాలని పిలుపు ఇచ్చారు. అలా మొదలైన ఈ ముందస్తు ఎన్నికల హడావుడి ఇప్పటికి ఇంకా పీక్స్ కి చేరిందిరాజకీయాల్లో ఓడిన వారు ఎపుడూ ఎన్నికలు కోరుకుంటారు. వెంటనే పెడితే తమకు కలసి వస్తుందని వారు భావిస్తారు. ఈసారి పొరపాట్లు జరగవని తామే తప్పకుండా గెలుస్తామని కూడా ఆశలు పడతారు. కానీ చిత్రంగా అధికార పార్టీలలోనూ ఇదే తీరు కనిపిస్తోంది. కళ్ళ ముందు అధికారం ఉంది, దానిని అనుభవించకుండా వచ్చే ఎన్నికలకు అంటూ క్యాడర్ ని లీడర్లను సమాయత్తం చేసే పనిలో బిజీ అవుతున్నారు. దీంతో నోటిలోకి ముద్ద వెళ్ళకుండానే మళ్ళీ వంటా వార్పు సరకూ సరంజామా అని పరిగెత్తించేలా ఉందని క్షేత్ర స్థాయిలో వినిపిస్తోంది. ఇక ప్రజలు అయితే ఎన్నికల గురించి పెద్దగా ఆలోచించరు, వారు పోలింగ్ కి ముందు కొన్ని రోజుల నుంచే ఆ వైపుగా ఫోకస్ పెడతారు. ఇక ఫలితాలు వచ్చి కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తమ పనిలో తాము తీరిక లేకుండా ఉంటారు. మళ్ళీ అయిదేళ్ళకే తమకు పని అని కూడా అనుకుంటారు. కానీ వర్తమాన రాజకీయం చూస్తే జనాలకు సైతం ఊపిరాడనివ్వడం లేదు అని అంటున్నారు. రాజకీయ సభలు ర్యాలీలు, మీటింగులు, హడావుడి, సవాళ్ళు ప్రతి సవాళ్ళు, దాడులు ప్రతి సవాళ్ళు ఇలా రాజకీయం వేడెక్కిపోతూ ఉంటే జనాలు సైతం ఇదేమి తీరు అని చికాకు పడే పరిస్థితి వస్తోంది.ఎన్నికల వాతావరణంగా : ఏపీలో చూస్తే ఎన్నికల వాతావారణం ఆ వేడి తలపించేలా గుంటూరు విజయవాడలలో మాజీ మంత్రుల ఇళ్ల మీద జరిగిన దాడులు కనిపించాయని అంటున్నారు. దాంతో పాటు వైసీపీ నేతలు భారీ ర్యాలీలు తీసి జన జీవనానికి ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్న విమర్శలు కూడా వినవస్తున్నాయి. ప్రభుత్వం తన పని తాను చేయాలి, అభివృద్ధిని ప్రజలకు వివరించాలి, విపక్షాలు ప్రజల సమయల మీద పోరాడాలి, వారికి అవసరమైన వాటి మీద ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి. కానీ చూడబోతే రాజకీయం మారిపోయింది అని అంటున్నారు. రాజకీయ సెగ గట్టిగానే తగులుతోంది. ఏ మూలన చూసినా ఏ సోషల్ మీడియా వేదిక చూసినా రాజకీయ వేడి ఒక స్థాయిలో ఉంటోంది, నేడో రేపో ఎన్నికలు అన్నట్లుగానే పరిస్థితి కనిపిస్తోంది. ఇంతటి ఆవేశకావేశాలు ఒకరి మీద ఒకరు ఉసి గొలుపుకోవడాలు ఇపుడు అవసరమా అన్న చర్చ కూడా సాగుతోంది. మేమే అధికారంలోకి వచ్చేస్తామని ఒకరు అంటే మేమే ఎప్పటికీ అని మరొకరు అనుకుంటూ అసలు విషయాలను పక్కన పెడుతున్నారు అని అంటున్నారు. ఏపీ చూస్తే రాజకీయ చైతన్యం ఉన్న ప్రాంతం. అదే సమయంలో విభజన తరువాత ఎన్నో కష్టాలు సమస్యలతో అల్లాడిపోతోంది. విభజన హామీల కోసం : ఏపీకి సంబంధించిన సమస్యల మీద ఒక్కటిగా కేంద్రంతో పోరాడి సాధించిన పార్టీలు తమలో తాము కలహించుకోవడం వల్ల రాష్ట్రమే నష్టపోతోంది అని అంటున్నారు. విభజన హామీలు గురించి కేంద్ర బడ్జెట్ లో ఏముంది అన్నది కూడా ఎవరూ ఆలోచించటం లేదని అంటున్నారు. ఇతర రాష్ట్రాలలో ఉమ్మడిగా కలసి కేంద్రం మీద ఒత్తిడి తెస్తూంటే ఏపీలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది అని వేడి నిట్టూర్పులు మేధావులు సైతం విడిచే పరిస్థితి ఉంది. ఏపీలో ఈ పరిణామాలు మారాలని అంతా అంటున్నారు. ముందు తమకు ఇచ్చిన అయిదేళ్ళ కాలాన్ని సక్రమంగా అధికార పక్షం వినియోగించాలని సూచిస్తున్నారు. విపక్షం వచ్చే ఎన్నికల గురించి రాజకీయ లాభాల గురించి ఆలోచించకుండా ప్రజా పక్షం గా పనిచేయాలని కోరుతున్నారు. కానీ ఏపీలో అది జరిగే పనేనా అన్నదే అతి పెద్ద డౌట్.

## మా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి సార్..!

**జగ్గయ్యపేట :ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగ్గయ్యపేట మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు శనివారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను కలిశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తమ సమస్యలపై గళమెత్తాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని, పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పొడిగించాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేను కోరారు.

## కాలం వెళ్ళబుచ్చకు!



మది నిండా చింతలతో
బ్రతుకంతా గొడవలతో
కాలం వెళ్ళబుచ్చకు
ముసలమ్మ ముచ్చట్లతో
వితండ వాదాలతో
గిల్లికజ్జాలతో
కాలం వెళ్ళబుచ్చకు
అనవసర విషయాలతో
దిక్కుమాలినతనంతో
నీచమైన బ్రతుకులతో
కాలం వెళ్ళబుచ్చకు
కల్లబొల్లి కబుర్లుతో
వ్యర్థమైన పనులతో
అర్థం లేని తలపులతో
కాలం వెళ్ళబుచ్చకు
పనికిరాని వ్యక్తులతో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,సెల్:99664145

## దోమల నివారణ చర్యలు చేపట్టాలి- కార్పొరేటర్ బి సత్యబాబు...



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డివిజన్ పర్యటనలో భాగంగా శనివారం 170 సచివాలయం ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ వాసులు స్థానిక సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పారుదల లేనందున దోమల బెడద ఇబ్బందికరంగా మారాయని తెలియపరిచారు. ఈ సందర్భంగా బి.సత్య బాబు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో దోమల నివారణ చర్యలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు పెంపుదల చేయాలని కౌన్సిల్ ముందుకు తీసుకువస్తామని పేర్కొన్నారు. పరిశుధ్యసిబ్బంది సంఖ్యను పెంచాలని కోరనున్నట్లు వెల్లడించారు. దోమల నివారణకు నగరపాలక సంస్థ అన్ని విభాగాలు సమన్వయంతో కృషి చేయాలని కౌన్సిల్ దృష్టికి ఇప్పటికే పలుమార్లు ప్రతిపాదన రూపంలో తెలియపరచడం జరిగిందని గుర్తు చేశారు. మరల ఈ అంశాన్ని కౌన్సిల్ లో ప్రస్తావిస్తానని డివిజన్ వాసులకు హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో డివిజన్ సానిటరీ ఇన్స్పెక్టర్ జై దుర్గాప్రసాద్, సూపర్వైజర్ సుబ్రమణ్యం, స్థానిక సిపిఎం నాయకులు ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండె స్పందనలో అసాధారణాలు ప్రాణాంతకం

### డాక్టర్ జి .సోమశేఖర్ ,గుండె వైద్య నిపుణులు



**గుంటూరు టౌన్ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుండె స్పందన లయబద్ధంగా ఉంటుందని ,ఆ....లయ బద్ద స్పందనలో అసాధారణతలు చోటు చేసుకుంటే ప్రాణాంతకం అవుతాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సోమశేఖర్ అన్నారు. శనివారం సాయంత్రం జిఎంఎ హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ "గుండె స్పందనలో అసాధారణతలు నిర్ధారణ – చికిత్స విధానాలు" అనే అంశంపై వైద్యులకు నిర్వహించిన సీ.ఎం. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్ పాల్గొని ప్రసంగించారు. సభకు గుంటూరు ఐఎంఎ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షత వహించారు .డా. జి. సోమశేఖర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేడు కారణాలు ఏవైనా గుండె స్పందనలలో అసాధారణతలు పెరిగిపోతున్నాయన్నారు. గుండె సాధారణంగా కొట్టుకునే వేగం కంటే ఎక్కువగా కొట్టుకోవడం లేదా తక్కువగా కొట్టుకోవడం ... అంతేకాక ఇలా కొట్టుకోవడంలో కూడా లయ బద్దతపోయి అసాధారణంగా కొట్టుకోవడం జరుగుతుందన్నారు .గుండె స్పందనను ప్రేరేపించే గుండెలోనిసహజసిద్ధ ఎలక్ట్రికల్ వ్యవస్థలో అసాధారణతలే అందుకు కారణమన్నారు .ఈ అసాధారణతలకు ఇతర గుండె జబ్బులే కారణమనువుతున్నాయి అన్నారు .గుండె కొట్టుకోవడంలో అసాధారణతలు తొలి దశలోనే,గుర్తించి, చికిత్స చేయడం నేడు సాధ్యమవుతుందన్నారు. గుండె కొట్టుకునే వేగం తగ్గిన వారిలో "ఫేస్ మేకర్" అమర్చడం ద్వారా చికిత్స చేయడం జరుగుతుందన్నారు. గుండె దడ, నిదానంగా గుండె కొట్టుకోవడం ,తూలుడు రావడం, నీరసం , నిస్సత్తువ వంటి లక్షణాలు గుండె జబ్బుల వ్యాధులతో పాటు గుండె కొట్టుకునే వేగంలో మార్పులు గల వారిలో కూడా ఈ లక్షణాలు ఉంటాయన్నారు .వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో కార్డియాలజిస్ట్ డాక్టర్ బి. బుచ్చిబాబు మాట్లాడుతూ పే స్ మేకర్లలో కూడా అనేక కొత్త రకాలు వచ్చాయన్నారు .ఇవి ఆ వ్యక్తులలో గల గుండె స్పందన లోని లోపాలను బట్టి అమర్చటం జరుగుతుందన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ గుండె స్పందన విధానంలో కృత్రిమ ఫేస్ మేకర్ స్పందనను అనుసంధానం చేయడంలో క గుండెజబ్బుల వైద్య నిపుణుని పాత్ర కీలకమైందన్నారు .సీఎంఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ ఫేస్ మేకర్ అవసరం అవుతున్న రోగుల సంఖ్య నేడు బాగా పెరిగిపోతున్నారన్నారు .గుండె జబ్బుల విషయంలో ప్రజలు ముందు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. సభలో పాల్గొన్న గుంటూరు ఐఎంఎస్ శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులందరికీ గుండె స్పందనలోని అసాధారణ తలను గుర్తించడానికి ,చికిత్సకు ప్రోత్సహించడానికి ,బాధితుల ప్రాణాలను కాపాడాలని లక్ష్యంతోనే ఇలాంటి అంశాలపై సీఎంఈ కార్యక్రమాలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్వహిస్తోందన్నారు. వైద్యులందరూ ఈ అవకాశాలు వినియోగించుకొని రోగులకు అత్యాధునిక చికిత్స అందించలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ వైవిఎస్ ప్రభాకర్ ,డాక్టర్ జి .రామకృష్ణ డాక్టర్ ఎం. నాగేశ్వరరావు డాక్టర్ బి బి అప్పారావు డాక్టర్ వైవిఅప్పారావు డాక్టర్ డి.అమర్ ,ఐఎంఎ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బారు

**● ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బారు లక్ష్యం. ● ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమస్యల పరిష్కారం. ● పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు వెల్లడి ● అర్జీలతో భారీగా తరలివచ్చిన ప్రజానీకం**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు శనివారం 53వ డివిజన్ గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి టిడిపి నాయకులు ఈ ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలతో తరలిరావటం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా అర్జీలు పెట్టుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్.డి ఫతావుల్లా, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్, టిడిపి తెలుగు రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా పార్టీ కార్యదర్శి పిల్లా శ్రీను, డివిజన్ అధ్యక్షులు జావిద్, విజయలక్ష్మీ, ఈగల సాంబ, అమర గోపాల కృష్ణ, నాగోతి రామారావు, పి.లోకేష్, డివిజన్ కార్యదర్శులు గోలి శ్రీనివాసరావు, కె.వరలక్ష్మీ, కనకదుర్గ గుడి పాలకమండలి సభ్యులు సకాశి సరిత, శనిశ్వర ఆలయ చైర్మన్ గణపా రాము, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు షేక్ నసీమా, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు పైడిమత సుభాషిణీ, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అన్సర్, బిసి సెల్ ప్రధానకార్యదర్శి తమ్మిన శేఖర్, ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష్, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పితాని పద్మ, ఐ.టి.డి.పి నాయకురాలు స్రవంతి, టిడిపి నాయకులు దుర్గ, మల్లేశ్వరి, భక్తవత్సలం, శ్రీనివాసరావు, భవానీ శంకర్, రాజు, పద్మ, భార్గవి, సుశీల, రోహిణీ, అలి, సుభానీ, గౌస్, బోసు బాబు, కుంచం బాలకృష్ణ లతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్ , ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి శంకర భవాని మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 7( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్, శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ సతీమణి శ్రీమతి వాసిరెడ్డి శంకర భవాని శుక్రవారం సాయంత్రం పరమపదించారు.విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను పెనుగంచిప్రోలు గ్రామంలోని వారి నివాసానికి చేరుకుని భవాని భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బేనార్జీ నీ ధైర్యం గావుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి,చింతల సీతారామయ్య, గజ్జి కృష్ణ మూర్తి, కాకాని శ్రీనివాసరరావు. గుడపాటి శ్రీనివాసరావు, చూంచు రమేష్, నల్లపునేని వెంకటనారాయణ, కోయ శ్రీనివాసరరావు, పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వర రావు. రాజు. చల్లాల శివాజీ( సిద్దాంతి )మల్లెల గాంధీ.గింజూపల్లి నరసింహారావు.కొమరగిరి రఘు రామారావు,నల్లమోలు వర ప్రసాద్, జిల్లేపల్లి చిన్నారి తదితరులు పాల్గొన్నారు..



## డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం

### ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ శ్రీ.ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పరిధిలో డ్రగ్స్ / గంజాయి వినియోగం పూర్తిగా నిర్మూలి ంచాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలతో పాటు మానవతా దృక్పథంతో కూడా ముందుకు సాగుతోందని నగర సి పి తెలిపారు.ప్రజలకు ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా మీ పిల్లలు గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు మీకు అనుమానం కలిగినా లేదా నిర్ధారణ అయినా, వెంటనే ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అధికారులను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని సి పి తెలిపారు. ముందుగానే పోలీసులను సంప్రదిస్తే గంజాయి మానేందుకు అవసరమైన కౌన్సెలింగ్, ట్రీట్మెంట్ అందించబడుతుంది, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తగిన సహాయం, మార్గదర్శనం చేయబడుతుంది.అయితే గంజాయి లేదా డ్రగ్స్ వినియోగం / రవాణా / విక్రయం వంటి నేరాలలో పోలీసులకు చిక్కినట్లయితే, చట్టప్రకారం ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.డ్రగ్స్ రహిత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజం అందరూ పోలీస్ వారితో సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం ఉదయం వై వి రావు సిద్ధార్థ బిఇడి కళాశాల, చలసాని నగర్ లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.వై వి రావు సిద్ధార్థ బిఇడి కళాశాల, చలసాని నగర్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు 'కృష్ణాతీరం -కవితాహారం' కవి సమ్మేళనం

### పున్నమిఘాట్ లో బోధిసిరి పడవలో 51 మంది కవుల కవితా గానం

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆదివారం విజయవాడ భవానీపురం పున్నమిఘాట్ లో 'కృష్ణాతీరం–కవితాహారం' వినూత్న కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తుంది. బోధిసిరి పడవలో లబ్ద ప్రతిష్టులైన నాటితరం కవులతోపాటు నేటితరం కవుల నుండి ఎంపిక చేసుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన 51 మంది కవులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది.తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటితరం కవిత్వాన్ని, యాబ్రాక్ పొయిట్రీని కాలగర్భంలో కలిసి పోకుండా భద్రపరిచి, ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయాలని సంకల్పంతో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. కదులుతున్న బోధిసిరి పడవలో జరుగుతున్న ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ కందుల దుర్గేష్, ఆత్మీయ అతిథులుగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే యలమంచిలి సుజనాచౌదరి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి కె.ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఏపీ కల్చరల్ కమిషన్ ఛైర్మన్ శ్రీమతి పొడపాటి తేజస్వి హాజరవుతారు.

## ఎస్ ఐ అర్జున్ ఆధ్వర్యంలో గ్రామసభ...

### ముఖ్య అతిదులుగా పాల్గొన్న డీసీపీ లక్ష్మీనారాయణ, సిఐ వెంకటేశ్వర్లు



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 7( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్ల పాడు గ్రామం లో శుక్రవారం రాత్రి పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ లో ముఖ్య అతిధులుగా డీసీపీ లక్ష్మి నారాయణ, సి ఐ. వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై, హెల్మెట్ వాడకంపై, యువత సెల్ ఫోన్ వాడకంపై , మైనర్ బాలికల విషయంలో పలు సూచనలు, జాగ్రత్తలు పోలీస్ అధికారులు చేశారు.ఈ ప్రాంత ప్రజల పట్ల పోలీస్ వారికీ ఉన్న శ్రద్ధకు పోలీస్ వారికీ కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు,పాల్గొన్న గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీలా అధ్యక్షులు, గ్రామ పెద్దలు,పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

# విలువ జోడింపు ఉత్పత్తులపై రైస్ మిల్లర్లు దృష్టి సారించాలి

● పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ● బియ్యం మిల్లింగ్‌లో వచ్చే ఉప ఉత్పత్తుల సక్రమ వినియోగంతో ఆర్థిక వృద్ధి ● వినూత్న ఆలోచనతోనే వ్యాపార విస్తరణ ● పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన






**భీమవరం,ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రైస్ మిల్లింగ్‌లో లభించే ఉప ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగిస్తే లాభాలు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి కూడా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైస్ మిల్లర్లు సంప్రదాయ మిల్లింగ్‌కు పరిమితం కాకుండా విలువ జోడింపు ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల వైవిధ్యీకరణ, విలువ జోడింపు అవకాశాలపై నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో రైస్ మిల్లింగ్‌కు మంచి గుర్తింపు పొందినప్పటికీ, అనుబంధ పరిశ్రమల లేమి వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. మిల్లులు సంవత్సరంలో కొన్ని నెలలే పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, వినూత్న ఉత్పత్తుల వైపు మిల్లర్లు ముందడుగు వేయాలన్నారు.జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లకు అవసరమైన సహకారం అందిస్తుందని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కోసం తరచూ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైస్ బ్రాన్ ద్వారా ఆయిల్, పశువుల ఆహారం, సబ్బులు, కాస్మెటిక్స్, నూకతో పిండి, స్నాక్స్, పాపడ్స్, బీర్, ఆల్కహాల్ తయారీకి ముడి పదార్థంగా వినియోగించవచ్చని తెలిపారు. అలాగే బియ్యం తౌక్క ద్వారా బయోమాస్ ఎనర్జీ, సిలికా, వరి గడ్డి ద్వారా బయోగ్యాస్, పేపర్ ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో సిలికా క్లస్టర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 207 రైస్ మిల్లులు ఉన్నాయని, వాటిని క్లస్టర్లుగా ఏర్పాటు చేసి బై-ప్రొడక్ట్ ఆధారిత యూనిట్లు నెలకొల్పితే జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. రైస్ మిల్లర్లు నూతన సాంకేతికతను స్వీకరించి పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, ఎన్ ఆర్ డి ఎన్ ఆర్ డి సి ప్రతినిధి శాంతన్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్ సరోజ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, విశాఖపట్నం ఎన్ఆర్డిసి జూనియర్ సైంటిఫిక్ మేనేజర్ జి.శంతను కుమార్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, లలిత ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏఎస్ఓ రవిశంకర్, రైస్ మిల్లుల యజమానులు, ఎం ఆర్ ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చండి.



**మచిలీపట్నం ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల సమయంలో విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని పలువురు వక్తలు కోరారు. స్థానిక ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో శనివారం కృష్ణాజిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని తదితర హామీలను నెరవేర్చాలని వారు కోరారు. ఈ సందర్భంగా సంఘానికి విశేష సేవలు అందించిన జిల్లా కోశాధికారి ఏ శంకరరావు, కార్యదర్శులు బికే దుర్గారావు, యం సత్య నారాయణలను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా సంఘం అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆశీర్వాదం, అసోసియేట్ అధ్యక్షుడు కే ఆదినారాయణ, ఉపాధ్యక్షులు వివి కృష్ణారావు, ఎస్ రాఘవరావు, కే ఫణిభూషణరావు, యడ్ల దుర్గారావు, మండల యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 1 కోటితో నిర్మించిన సిసి రోడ్డు రహదారి ప్రారంభం

● అరబిందో ఫార్మా లిమిటెడ్ సేవలు అభినందనీయం ● ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలు సహకరించాలి ● కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపు.



**కాజులూరు ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో కాజులూరు మండలంలో సుమారు కోటి రూపాయల అంచనాతో ఉప్పుమిల్లి - దుగ్గదూరు గ్రామాల మధ్య నిర్మించిన సిసి రోడ్డు రహదారిని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, లైఫియస్ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మెడిశెట్టి రామకృష్ణలు ప్రారంభించారు. ఒక కిలోమీటరు మేర సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీసీ రహదారిని ఇరువురు సంయుక్తంగా ప్రారంభించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు అరబిందో ఫార్మ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి, డైరెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆదేశాల మేరకు, అరబిందో ఫార్మా లిమిటెడ్ సంస్థ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిర్మించారు . ఈ రహదారి ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు 10 గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు విశేషమైన మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మెడిశెట్టి రామకృష్ణ గారు మాట్లాడుతూ, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉండటం తమకు సంతృప్తినిస్తోందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు మరింతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీసీ రహదారి నిర్మాణంతో తమ రవాణా సమస్యలు పరిష్కారమయ్యాయని, మంత్రి సుభాష్ కు, అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**రూ. 7 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన** కాజులూరు మండలంలో ఉప్పు మిల్లి- కుయ్యేరు మధ్య ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు కూటమి పార్టీ సీనియర్ వాసంశెట్టి సత్యం అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి ( డాక్టర్ బాబు),కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, బీజేపీ ఇంచార్జీ దూడల శంకర్ నారాయణ, దుగ్గుదురు సొసైటీ ప్రెసిడెంట్ యాళ్ల తాని బాబు, కాజులూరు డీసీ కృష్ణ చైతన్య, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక బకాయిలు కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమం

**పోస్ట్ కార్డు ప్రదర్శన చేసిన చేజర్ల యుటిఎఫ్ నాయకులు**



**చేజర్ల ఫిబ్రవరి 07 (వార్తాప్రభ)** యుటిఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా కమిటీల పిలుపు మేరకు పిఆర్సి మీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి అని ఐ.ఆర్ 29 శాతం ప్రకటించాలి అని పేరుకుపోతున్న ఆర్థిక బకాయిల చెల్లింపు తదితర ఆర్థిక సమస్యల సాధన కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి యుటిఎఫ్ చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం చేజర్లలో యుటిఎఫ్ చేజర్ల మండల నాయకులు మరియు సభ్యులు పోస్ట్ కార్డ్ లను ముఖ్యమంత్రి కి రాయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ వి కృష్ణారెడ్డి జిల్లా కౌన్సిలర్ మాదాల రవిబాబు సుబ్రమణ్యం ఆది వెంకటేశ్వర్లు చల్లా మాధవ మస్తాన్ బాషా మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశైల మహా క్షేత్ర యాదవ నిత్యాన్నదాన సత్ర ముఖ్య బాధ్యులు పి.ఎల్.పి.కి ఘన సత్కారం



**గిద్దలూరు , ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ప్రకాశం జిల్లా అఖిలభారత యాదవ మహా సంఘం అధ్యక్షులు, మాజీ సైనికోద్యోగి మేకన బోయిన గురు ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం గిద్దలూరు యాదవ సంఘం వారు శ్రీశైల మహా క్షేత్ర యాదవ నిత్యాన్నదాన సత్రంలో ముఖ్య భూమిక పోషిస్తున్నటు వంటి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. సత్రం యొక్క అభివృద్ధి లక్ష్యంగా భక్తుల సౌకర్యాలే పరమావధిగా భావిస్తూ నిత్య అన్నదానాన్ని నిర్వహిస్తున్నటువంటి సత్ర నిర్వహణలో ఒకరైనటువంటి ఆయనకు గిద్దలూరులోని యాదవ సోదరులు ఘనంగా సన్మానించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని కాటంరాజు దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. నేటి ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి జింక వెంకటేశ్వర్లు యాదవ్, డాక్టర్ శశికిరణ్ యాదవ్, రాజు యాదవ్ రాజశేఖర్ మరికొందరు యాదవ సోదరులు పాల్గొన్నారు.

## విద్యావేత్తల స్ఫూర్తి పథంలో పయనించండి

**- ఇష్టపడి చదువుతూ ఉన్నతస్థానాలకు ఎదగండి- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎందరో గొప్పవారయ్యారు - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):** అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తి పథంలో నడుచుకుంటూ విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.శనివారం కొండపల్లి జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల మైదానంలో విద్యార్థినుల ప్రత్యేక పరేడ్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రక్షణ వ్యవస్థలో భారత్ ప్రపంచంలో సగర్వంగా నిలిచిందంటే అందుకు అబ్దుల్ కలాం వంటి మహనీయుల కృషే కారణమన్నారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని.. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనక్కు తగ్గకూడదన్నారు. ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను సరైన విధంగా అర్థం చేసుకుంటూ ముందడుగు వేయాలన్నారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణ కారణంగానే ఈ స్థాయిలో నిలిచానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుచేస్తోందని.. దీన్ని సద్వినియోగం చేసుకొని పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారు: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారని.. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మన జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈస్థాయికి చేరుకున్నారన్నారు. ఇలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. కొండపల్లి బాలికల జెడ్‌పీ హైస్కూల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు మైదానం అభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా అందిస్తామని వెల్లడించారు. చిన్నారులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరముందని.. ఈ దిశగా విద్యాబోధన జరగాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ చిన్నారులకు సూచించారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థినుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం సందర్భంగా ప్రజాప్రతినిధులు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థినులకు శాసనసభ్యులు సమకూర్చిన క్రీడాసామగ్రిని పరిశీలించారు .కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, కొండపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ సీహెచ్ చిట్టిబాబు, ఎంపీపీ పి.జ్యోత్స్న, హెచ్‌ఎం హేమలత, అక్కల రామమోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సాహెబ్ నగర్‌లో మహిళల సాధికారతకు బాటలు

***మహిళా సంక్షేమ సంఘం భవనాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి.***



**ఎల్బీనగర్/వార్త ప్రభ(ఫిబ్రవరి 7):**బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నేను నగర్‌లో నిర్మించిన మహిళా సంక్షేమ సంఘం భవనాన్ని స్థానిక జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. సమావేశాల్లో కూర్చోవడానికి కుర్చీలు లేవని మహిళా సభ్యులు తెలిపిన వెంటనే స్పందించి, తన సొంత నిధులతో నూతన కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ వి గోపాల కృష్ణ రావు



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 7( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల కృష్ణ రావు మరియు వారి కుటుంబ సభ్యుల శనివారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసి ఆలయం లో అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు, ఆలయ పురోహితులు శివరాంబోట్ల ఆంజినేయ శర్మ, ఆలయ ఈ ఓ. బి.మహేశ్వర రెడ్డి ఏ ఈ ఓ. జంగం శ్రీనివాసరరావు, ఈ ఈ రమా, సూపర్ డెంట్ రాజు తదితర అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అమ్మ వారి చిత్ర పటాన్నీ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ బి. మహేశ్వర రెడ్డి అందజేశారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం లకు కల్తీ అయింది అనేది వాస్తవం

**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానం లకు కల్తీ అయింది అనేది వాస్తవమని ఎన్ డి బి బి తన నివేదికలో స్పష్టంగా వెల్లడించిందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను అన్నారు. శనివారం విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ , పార్టీ రాష్ట్ర నాయకులు గంజి చిరంజీవి తో కలిసి సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అపవిత్రం అయిందని తెలిసిన వెంటనే ప్రాయశ్చిత దీక్ష చేపట్టి ప్రముఖ ఆలయాలని సందర్శించి శుద్ధి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్ డి బి బి తన నివేదికలో స్పష్టంగా జంతువుల అవశేషాల ద్వారా కలిసిన కల్తీ నెయ్యినీ టీటీడీకీ విక్రయించారనీ పేర్కొన్నారు. తప్పు చేసి క్షమాపణ అడగకుండా బుకాయించే పరిస్థితికి వైసీపీ పార్టీ దిగజారిందని విమర్శించారు. అసలు డెయిరీ అంటేనే తెలియని వ్యక్తులకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ ఏ విధంగా ఇచ్చారో వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీలో అంబటి రాంబాబు, జోగి రమేష్ లాంటి నాయకులను ఉపయోగించుకొని సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందన్నారు.కోట్లాదిమంది హిందువుల మనోభావాన్ని దెబ్బతీసిన పార్టీగా వైసీపీ పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. రసాయనాల నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేశామని ఢిల్లీలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా మీడియా సమావేశంలో వెల్లడించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, జనసేన పార్టీ కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ , మరుపిళ్ల రాజేష్ , జనసేన పార్టీ నాయకులు ఎస్ ఎల్ ఎన్ మూర్తి , అత్తులూరి పెదబాబు , మద్దిల రామకృష్ణ , నాంచారయ్య , తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో కౌలు రైతులది కీలక పాత్ర



**కంకిపాడు / పెనమలూరు ఫిబ్రవరి 7( వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యవసాయ రంగంపై 70 శాతం ఆధారపడి ఉన్న ఆర్థిక వ్యవస్థ అంఎఎనవ్పటికీ వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులకు సరైన గుర్తింపు సహాయం అందించకపోవడం కృష్ణాజిల్లా కూలరైతుల సంఘం కార్యదర్శి పంచ కర్ల రంగారావు అన్నారు. ఫిబ్రవరి 12న సరిపోతాల పెట్టిన దేశవ్యాప్త సమ్మె జయప్రదం కావాలని కోరుతూ శనివారం కంకిపాడు లోని పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేస్తామని రైతుల ఆదయ రెండింతలు పెరిగేందుకు కృషి చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నేటికీ వాటిని అమలు చేయకపోవడం దారుణమైన విషయ మనీ తీవ్రంగా విమర్శించారు. రైతులపై మరింత భారాలు మోస్తూ ఎరువులు పురుగు మందులు డీజిల్ ధరలు విపరీతంగా పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం కౌలు కార్డుకు యజమాని సంతకం తప్పనిసరి నిబంధన విధించడంతో భూ యజమానులు ఎవరు సహకరించకపోవడంతో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు నిరాకరించబడ్డాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కొత్త జీవో తెచ్చి కౌలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని నేటికీ పట్టించుకోకపోవడం దారుణమైన విషయం అన్నారు. సిపిఐ నియోజకవర్గశ్రీకార్యదర్శి మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను కాలరాస్తూ నల్ల చట్టాలు రూపొందించిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికినిరసనగా జరుపతలపెట్టిన సమ్మెలో అన్ని వర్గాలప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి నేరుగా నిధులు వచ్చే విధంగా ఉన్ననిబంధన లు మార్చి కొత్త చట్టాన్ని రూపొందించి ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు మార్చి పేద వర్గాల పొట్ట మీద కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిక్కవరపు శ్రీహరి వి శివశంకర్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి కుమారి వివిధ ప్రజా సంఘాల నాయకులు వి జాన్ మోజెస్ విమర్యదాసు జిల్లా ఎస్టియు నాయకులు మండవ వెంకట్ పోతురాజు నాగేశ్వరరావు కోమటినేని నాంచారయ్య గుర్రం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార స్ఫూర్తితో కొండపల్లి బొమ్మకు సరికొత్త శోభ

- కళాకారులు ఐక్యంగా అడుగులు వేసి కళను కాపాడుకుందాం
- ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కళా తేజస్సుకు సరైన వేదిక
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషిచేస్తున్నామని.. ఇదేవిధంగా కళాకారులు కూడా సహకార స్ఫూర్తితో ఐక్యంగా అడుగులు వేసి కళను మరింత విశ్వవ్యాప్తం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో హస్తకళాకారుల సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శతాబ్దాల చారిత్రక ఔన్నత్యమున్న కొండపల్లి బొమ్మకు మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు చేయిచేయి కలపాల్సిన అవసరముందని.. కళాకారులు ఐక్యంగా ముందడుగు వేస్తే కళకు మరింత వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కళాకారులు ముందుకొచ్చారు. ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకుంటూ కళకు కొత్త జీవం తెస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొండపల్లి బొమ్మలు కేవలం కళాకృతులు మాత్రమే కాదని.. మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతీకలని, సామూహిక శక్తితో ఆర్థిక స్థిరత్వం తద్వారా కళ వైభవ వ్యాప్తి విస్తృతమవుతుందన్నారు. కొత్త డిజైన్లకు సంబంధించి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి చొరవచూపుతున్నామన్నారు. కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని, గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల కళాకారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జోగి రమేశ్ పై కేసు

**ఆంక్షలు ఉల్లంఘనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** కల్తీ జగన్ పర్యటన విజయోత్సవంలో ఉన్న జోగి రమేష్ కు షాక్ తగిలింది. ఇబ్రహీంపట్నం పోలీసు లు ఆయనపై నాన్ బెయిల బుల్ కేసు నమోదు చేశారు. కేసు వివరాల్లోకి వెళితే... జోగి రమేశు ి పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ శుక్రవారం ఇబ్రహీంప ట్నంలోని ఆయన నివాసానికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా బైక్ ర్యాలీలు, పబ్లిక్ న్యూసెన్స్, జన సమీకరణ చేశారని ఎస్సై రవి వర్మ ఫిర్యాదు చేశారు. రోడ్లు బ్లాక్ చేశారని, సామాన్య ప్రజా నీకాన్ని ఇబ్బందులకు గురి చేశారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో ప్రజలను రెచ్చగొట్టేలా ప్రవర్తించారని తెలిపారు. జన సమీకరణ, ర్యాలీలు చేపట్టవద్దని కఠిన నిబంధనలు విధించినా... వాటిని ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులు ఆయనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు.మైలవరంలో మరో కేసుఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో కూడా జోగి రమేశ్ పై మరో కేసు నమోదయింది. పోలీసులు విధించిన ఆంక్షలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులు కేసు 223, 189 5 2,292, 1255 2,1265 2, 132, 190, బీఎన్ ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ క్ర మంలో జోగి రమేష్ ను మళ్లీ అరెస్ట్ చేస్తారా? అనే ఉత్కంఠ నెలకొంది.

# .పన్నులు వసూళ్లు పారదర్శకంగా వ్యవహరించాలి




**కంకిపాడు, ఫిబ్రవరి 7 ( వార్తా ప్రభ ప్రతినిధి)** సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఇంటి పన్నుల వసూలులో పారదర్శకంగా వ్యవహరించాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ అన్నారు. కంకిపాడు లోని శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో శనివారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో పన్నులు వసూలు విధానాన్ని అమలు చేయడం ద్వారా అధిక వసూళ్లురాబట్టడం కోసం సిబ్బందికి తగువిధంగా ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తుందని పంచాయతీ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని పన్ను వసూళ్లలో రికార్డ్ నెలకొల్పాలని కోరారు. పన్నులువసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందిస్తూ ప్రభుత్వం గ్రామాల సర్వతో ముకాభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని పంచాయతీల అభివృద్ధికి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు వేగంగా పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి జె అరుణ అన్నారు. స్వచ్ఛ గ్రామాల్లో స్వర్ణ గ్రామాలు విధానాన్ని ప్రభుత్వ విధానంగా ఎంచుకుందని ఆ లక్ష్యసాధనలో అధికారులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎండిఓ లుఈ ఓ ఆర్ డి లు అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# 2వ డివిజన్‌లో విజయ్ గౌడ్ ప్రచార జోరు!!

● అడుగడుగునా నీరాజనం పడుతున్న జనం ● అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ ● కేసీఆర్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమం ● విపక్షాల మాయమాటలు నమ్మొద్దు ● మోసపూరిత రాజకీయాలకు చెక్ పెడదాం





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం రెండవ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి పొన్నం విజయ్ కుమార్ గౌడ్ నిర్వహిస్తున్న పర్యటనలకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గులాబీ జెండా చేతబూని ప్రతి ఇంటినీ సందర్శిస్తున్న ఆయనకు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతుండగా, యువత ఉత్సాహంగా తోడై ముందుకు నడిపిస్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని, ఆ ప్రగతి ప్రస్థానం కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. కేవలం ఓట్ల కోసమే ప్రజల ముందుకు వచ్చే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దని, గతంలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. డివిజన్ లోని మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందడమే తన లక్ష్యమని పేర్కొంటూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలు శ్రమిస్తానని విజయ్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని చూసి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# 'కాంక్రీట్' మృత్యుపాశం: తృటిలో తప్పిన ఘోర ప్రమాదం!

● భారత్ పెట్రోల్ బంక్ వద్ద బైక్ డ్రైవర్‌ను ఢీకొట్టిన నువోకో వాహనం ● మృత్యువు నోట చిక్కి ప్రాణాలతో బయటపడ్డ బాధితుడు ● ప్రమాదం జరిగినా పట్టించుకోని యాజమాన్యం: లిలి మానవత్వం మంటగలిసిన వేళ






కార్పొరేట్ అరాచకం : నువోకో యాజమాన్యంపై మండిపడుతున్న జనం

**గాజులరామారం/జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 7, (వార్తాప్రభ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ప్రధాన రహదారిపై మరోసారి పెను ప్రమాదం జరిగింది. శనివారం మధ్యాహ్నం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో నువోకో కాంక్రీట్ కంపెనీకి చెందిన భారీ వాహనం బీభత్సం సృష్టించింది. బాధ్యతారాహిత్యంగా నడుపుతున్న మిక్సర్ వాహనం ఒక బైక్ డ్రైవర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ మిక్సర్ వాహనం వెనక టైర్ కింద పడిపోయింది, బాధితుడు అత్యంత చాకచక్యంగా పక్కకు దూకడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్న బాధితుడు షాక్‌కు గురై రోడ్డుపై అలాగే కూర్చుని పోయాడు.

**నిర్లక్ష్యానికి పరాకాష్ట: ఫస్ట్ ఎయిడ్ కూడా చేయించరా?**ప్రమాదం జరిగిన వెంటనే వాహన డ్రైవర్ లేదా నువోకో కంపెనీ ప్రతినిధులు బాధితుడిని ఆసుపత్రికి తరలించాల్సింది పోయి, నిర్లక్ష్యంగా వ్యవహరించడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. బాధితుడు నొప్పితో విలవిలలాడుతున్నా, కనీసం ప్రాథమిక చికిత్స సైతం చేయించకుండా కాలయాపన చేయడం యాజమాన్యం అహంకారానికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెహికల్ ఓనర్ మరియు కన్స్ట్రక్షన్ యాజమాన్యం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

**ఘటనా స్థలికి చేరుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు**
**అధికార గర్వంతోనే బాధితుడిపట్ల వివక్షా?**
**జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ స్పందించాలి!**

**పోలీసుల రంగప్రవేశం** సమాచారం అందుకున్న వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బాధితుడి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు. అయితే, కంపెనీ ప్రతినిధులు పోలీసుల ముందే బాధితుడిని నిర్లక్ష్యం చేయడం వారి అరాచకత్వానికి పరాకాష్టగా కనిపిస్తోంది.

**ప్రజా క్షేమం కంటే లాభాలే ముఖ్యమా?**నువోకో కాంక్రీట్ కంపెనీ వాహనాలు నిత్యం ఈ రహదారిపై అతివేగంతో, అజాగ్రత్తగా ప్రయాణిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1.వాహన సామర్థ్యం : ఈ వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఉన్నాయా? 2. డ్రైవర్ల శిక్షణ : మత్తులో వాహనాలు నడుపుతున్నారా? 3.యాజమాన్యం బాధ్యత : ప్రమాదం జరిగితే బాధితుడిని ఆదుకునే కనీస మానవత్వం లేని కంపెనీలపై చర్యలు ఎందుకు తీసుకోరు?

# దాడులకు కొనసాగితే సహించేది లేదు

● ఆటవిక రాజ్యం పాలన జరుగుతుంది ● సభ్య సమాజం తలదించుకునేలా ఓటమి ప్రభుత్వ తీరు
● జోగి రమేష్ ని పరామర్శించిన వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనను తుంగలో తొక్కి ఆటవిక రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనా రాయ ణఆరోపించారు.ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో టీడీపీ నేతల దాడికి గురైన మాజీ మంత్రి జోగి రమేశ్ నివాసాన్ని శనివారం ఆయన పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన అనేది ఉందా? అనే అనుమానం కలుగుతుందన్నారు. గత 30 ఏళ్లలో పెట్రోల్ బాంబు లు విసిరిన సంస్కృతి ఉందా? అని ప్రశ్నిం చారు. ప్రభుత్వం ఎంత దిగజారి పోయిందో? ప్రభు త్వంలో లోపాలు ఈ ఘటనతో తేటతెల్లమయ్యాయన్నా. ఇలాంటి నీచమైన సంస్కృతి తగదన్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు ఏంచేద్దామ నుకుంటున్నారని ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో రాజకీయంగా మీరు తప్ప ఎవరూ ఉండకూడదా? అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గులకు ఎందుకు అధికారం ఇచ్చామా? అని ప్రజలు ఆలోచిస్తున్నార న్నారు. కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైసీపీ బెదరదు అన్నారు. ప్రభుత్వ దుర్మార్గపు చర్యను ఖండిస్తున్నామని, న్యాయస్థానంలో తేల్చుకుంటామన్నారు. ఇదే విధంగా దాడులు కొనసాగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం మానేశారని విమర్శించారు. తిరుపతి లడ్డూ విషయంలో వన్ మ్యాన్ కమిటీ ఎందుకు? కూటమి కమిటీ వేసుకోవాలని వ్యంగ్యంగా సూచించారు. ఇక దర్యాప్తు సంస్థలు ఎందుకు? ఏదో ఒకటి మీరే నివేదిక ఇచ్చేసుకోండి అంటూ చమత్కరించారు. మీరు చెప్పినట్లే దేవుడు అంతా చూస్తున్నాడని. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, జోగి రమేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్. కుంభా రవిబాబు ఉన్నారు.

# ముదిరాజ్ కాలనీలో తొలిసారి భూగర్భ డ్రైనేజ్



- పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.

**ఎల్బీనగర్/వార్త ప్రభ (ఫిబ్రవరి 7):**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిని స్వయంగా పరిశీలించిన ఆయన, పనులు వేగవంతంగా మరియు ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ డ్రైనేజ్ లేక కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ పనులు శాశ్వత పరిష్కారం అందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆంధ్ర బ్యాంక్ కాలనీలో సీసీ రోడ్లకు ఊపిరి

- అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ కాలనీలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నూతన సీసీ రోడ్ల పనులను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దృఢంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. డివిజన్‌లో అన్ని కాలనీల అభివృద్ధి లక్ష్యంగా దశలవారీగా పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు విశేష స్పందన!!

*తొలిరోజు 116 ఓట్లు నమోదు.. రేపే తుది గడువు*
*అదనపు కలెక్టర్, కమిషనర్ జె. అరుణ శ్రీ*



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల విధుల్లో నిమగ్నమైన ఉద్యోగుల కోసం ఎన్టీపీసీ (టీటీఎస్) ఎంప్లాయీ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ శనివారం విజయవంతంగా ప్రారంభమైంది. మొదటి రోజైన శనివారం నాడు అన్ని డివిజన్లకు కలిపి మొత్తం 116 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ..... ఎన్నికల విధుల్లో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు కూడా ఆదివారం తమ ఓటు వేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి ఆఖరి రోజైన ఫిబ్రవరి 8 ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సమయం ఉంటుందని పేర్కొన్నారు. విధుల్లో ఉండి సాధారణ ఓటింగ్‌లో పాల్గొనలేని ఉద్యోగులు బాధ్యతగా ఫెసిలిటీ సెంటర్‌ను సందర్శించి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారని, ఆదివారం సాయంత్రం లోపు అర్హులైన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కమిషనర్ మరోసారి గుర్తుచేశారు.

# వేల్పుల గుంటలో నేడు మంత్రి ' ఆనం ' పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నేతలు



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 07 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని వేల్పుల గుంట గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు మండల టిడిపి నేతలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు గ్రామ నాయకులతో కలసి ఏర్పాట్లపై పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి చేతులమీదుగా రైతులకు మీ భూమి మీ హక్కు ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అలాగే గ్రామంలో 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల కు ప్రారంభోత్సవ కార్యక్రమం అలాగే నూతన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన జేజేఎం నిధులతో నిర్మించనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అలాగే గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీవాణి నిధులతో నూతనంగా నిర్వహించనున్న శ్రీ వినాయక స్వామి దేవస్థానం కోసం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నట్లు తెలిపారు కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంగయ్య జనార్ధన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాహెబ్ నగర్‌లో మహిళల సాధికారతకు బాటలు

- మహిళా సంక్షేమ సంఘం భవనాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దు లచ్చి రెడ్డి.



**ఎల్బీనగర్/వార్త ప్రభ(ఫిబ్రవరి 7):**బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నేను నగర్‌లో నిర్మించిన మహిళా సంక్షేమ సంఘం భవనాన్ని స్థానిక జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. సమావేశాల్లో కూర్చోవడానికి కుర్చీలు లేవని మహిళా సభ్యులు తెలిపిన వెంటనే స్పందించి, తన సొంత నిధులతో నూతన కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చైతన్య నగర్‌లో భద్రతకు ప్రాధాన్యం**
**– 32 సీసీ కెమెరాల ప్రారంభం, నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన.**

బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో 32 సీసీ కెమెరాలను కార్పొరేటర్ ముద్దు లచ్చి రెడ్డి, వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. అలాగే నూతన సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సీసీ కెమెరాల ద్వారా కాలనీలో భద్రత మరింత పెరుగుతుందని, ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే గుర్తించవచ్చని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కాలనీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# విజయవాడ మనోరమ టూ నోవాటెల్..






**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ఒకప్పుడు విజయవాడ పేరు చెప్పగానే మనోరమ హోటల్ గుర్తుకు వచ్చేది.మొదటి స్టార్ హోటల్ అదే.విజిటర్స్ అక్కడ బసచేయడమంటే గొప్పగా ఉండేది.విజయవాడ వెళ్లి వచ్చారంటే మనోరమ లో బస చేసారా అని అడిగేవారు.బందరురోడ్డులో పాత బస్టాండ్ పక్కన ఉండేది.నేడు దాని పక్కనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేసారు.రెడియో బాగా ప్రచారంలో ఉన్న రోజుల్లో మమతా వారి సమయం ఉదయం 9గంటలు అని చెప్పేవారు.ఆ సమీపంలోనే ఏలూరు రోడ్డులో మమత హోటల్ ఉండేది.అది మిడిల్ క్లాస్ ప్రయాణికులకు అందుబాటులో ఉండేది.పాత బస్టాండ్ బయట గేటు ఎదురుగా ఉండేది.అలాగే బందరురోడ్డులో లబ్బీ పేట దాటిన తరువాత "ఖాంధారీ" హోటల్ పాత తరానికి పరిచయమే.ఇప్పుడు దాన్ని మురళీఫార్చ్యూన్ అని పేరు మార్చారు.ఆ తరువాత చల్లపల్లి బంగ్లా స్థానంలో స్వర్ణాపేలెస్ హోటల్ గా మారింది. అప్సరా ధియేటర్ ఎదురుగా "స్వర్ణ కాంప్లెక్స్" నిర్మించారు.ఒకప్పుడు లక్ష్మి టాకీస్ గా పేరు పొందింది.అత్యధికంగా ఎన్టీఆర్ సినిమాలు రీలీజైన జైహింద్ టాకీస్ కూడా నేడు కాంప్లెక్స్ గా మారింది.బెసెంట్ రోడ్డులో మోడరన్ కేఫ్ చాలా పాతది. దుర్గాకాఫీ హౌస్ అల్పాహారానికి ప్రసిద్ధి. ఆ హోటల్లో కృష్ణ సినిమా సర్కార్ ఎక్స్ ప్రెస్ షూటింగ్ జరిగింది. బీసెంట్ రోడ్డు ఏలూరురోడ్డు జంక్షన్ లో అజంతా హోటల్ కూడా అల్పాహారాలకు పేరు పొందింది.ఇప్పుడు అక్కడ ప్రముఖ బట్టల షాపు వచ్చింది. ఇవన్నీ కనుమరుగైనాయి.నవరంగ్ టాకీస్ వద్ద ఉన్న నవరంగ్ టీ స్టాల్ కు నాటి నుంచి నేడు వరకూ జనం ఎగబడడం విశేషం.అలాగే కస్తూరిబాయిపేట సమీపంలో పుష్ప హోటల్ కూడా తేనీరు కు పేరు పొందింది.అక్కడ నక్సలైట్లు టీ తాగడానికి వచ్చిన ఒక పోలీసు అధికారిని హత్యచేసారు. "హోటల్ ఐలాపురం" కూడా ఫంక్షన్స్,బసకు సౌకర్యంగా ఉంటుంది.అక్కడ 70 దశకం వరకూ ఆంధ్రప్రభ పత్రిక కార్యాలయం ఉండేది.గాంధీనగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఎక్సిమో హోటల్ కూడా ఒక వెలుగు వెలిగింది.తాలూకాఫీస్ జంక్షన్ లో న్యూఇండియా హోటల్ కూడా ప్రముఖమైంది.అక్కడ సాయంత్రాలు రాజకీయ,సాంస్కృతిక సమావేశాలు జరిగేవి. అక్కడే సమాచారశాఖ కార్యాలయం ఉండేది.1977 ఎన్నికల ఫలితాల వెల్లడి సమయంలో అక్కడ స్క్రీన్ పెట్టారు. తరచూ అక్కడ ఘర్షణలు కూడా జరిగి షోడా సీసాలు గాలిలో లేచేవి.అలాగే న్యూఇండియా హోటల్ లో బిర్యానీ బహు పసందుగా ఉండేది. లేపాక్షి ఎంపోరియం అక్కడే ఉంది. గాంధీనగర్ సెంటర్ లో ఆంధ్ర పత్రిక కార్యాలయం ఉండేది.అక్కడ భారీ నిర్మాణాలు జరుగుతున్నాయి. హోటల్స్,కాంప్లెక్స్ గా రూపుదిద్దుకునే అవకాశం ఉంది.బందరు రోడ్డులో ఇటీవల వరకూ "డీవీ మానర్" హోటల్ స్టార్ హోటల్ గా పేరు పొందింది. బెంజి కంపెనీ నుంచి రామవరప్పాడు కు వెళ్లే రోడ్డులో "నోవాటెల్" ఫైవ్ స్టార్ గా వెలిసింది.ఆ తరువాత బందరు రోడ్డులో "వివంత" కూడా ఫైవ్ స్టార్ హోటల్ గా ఏర్పాటు అయ్యింది.ఒకప్పుడు ఇక్కడ ఆంధ్రజ్యోతి పత్రిక కార్యాలయం ఉండేది.లబ్బీపేటలోనే మరో ఫైవ్ స్టార్ హోటల్ జీఆర్టీ గ్రూప్ వారి "గ్రాండ్ విజయవాడ" హోటల్ కూడా ప్రసిద్ధి చెందినది. ఏలూరు రోడ్డు గుణదల సమీపంలో "హయత్" హోటల్ కూడా ఐదు నక్షత్రాల హోటల్ గా విజిటర్స్ కు మరిన్ని సౌకర్యాలతో ఆనందం కల్పిస్తోంది. ఒకప్పుడు హోటల్ మనోరమ తో సరిపెట్టుకున్న నగరం నేడు విజయవాడలో నాలుగు ఫైవ్ స్టార్ హోటల్స్ తో హైదరాబాద్, బెంగుళూరులతోపోటీ పడుతోంది. మరిన్ని ఫోర్ స్టార్,త్రీస్టార్ హోటల్స్ పాటు ఇంకా చిన్నపెద్ద హోటల్స్ చాలా ఉన్నాయి. అమరావతి అభివృద్ధి చెందితే ఇలాంటి ఫైవ్ స్టార్స్ ఎన్ని పుట్టుకొస్తాయో ఊహించలేం.పాత తరానికి మనోరమ, మమత, ఖాంధారీ, స్వర్ణ పాలెస్,ఐలాపురం,డీవీ మానర్ లతో సరిపెట్టుకున్న విజయవాడ నేడు నోవాటెల్,వివంత,హయత్,గ్రాండ్ విజయవాడ వంటి ఆధునిక సౌకర్యాలతో పర్యాటకులు,సందర్శకులు అలరిస్తున్నాయి. మనోరమ రోజులనుంచి నోవాటెల్ వరకూ చూసిన పాత తరం విజయవాడ వాసులకు మారుతున్న పరిస్థితులు ఆశ్చర్యమే మరి.

# మానవతా గుడివాడ అధ్వర్యంలో జయప్రదంగా కెరీర్ గైడెన్స్..



**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** శనివారం మధ్యాహ్నం స్థానిక గుత్తా రామకృష్ణయ్య మెమోరియల్ గవర్నమెంట్ హైస్కూల్ నందు కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ మరియు గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి స్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 8, 9, 10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ బహుమతులుగా 500, 300 రూపాయలు, సర్టిఫికెట్ మరియు మెమెంటోలు ఆరుగురికి ఇవ్వడం జరిగింది. అలాగే స్పోర్ట్స్ లో ప్రధమ బహుమతిగా 500 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మానవతా సభ్యులు చింతలూరి సత్యనారాయణ వచ్చే సంవత్సరం పదవ తరగతిలో ప్రధమ స్థానం సాధించిన వారికి 2,000 రూపాయలు నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు పోతార్లంక వీర లక్ష్మయ్య, సామి రామమోహనరావు, సభ్యులు బ్రహ్మయ్య, రాజగోపాలరావు, సాంబశివరావు, వీరమాచనేని శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మాస్టర్ వెంకటేశ్వరరావు మరియు ఇతర పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్లీప్ ఆప్నియా నిర్లక్ష్యం చేయరానిది - డాక్టర్ రవీంద్రనాథ్




**విజయవాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోవడం అనే సమస్యను స్లీప్ ఆప్నియా అంటారని, ఇది కేవలం గురక మాత్రమే కాకుండా శరీరంలోని ఆక్సిజన్ స్థాయిని తగ్గించి గుండె, మెదడు వంటి ముఖ్య అవయవాలపై తీవ్రమైన ప్రభావం చూపే ప్రమాదకర ఆరోగ్య సమస్య అని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎం. రవీంద్రనాథ్ తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఊబకాయం పెరుగుతున్న కారణంగా స్లీప్ ఆప్నియా సమస్య రోజురోజుకీ ఎక్కువ అవుతోందని ఆయన అన్నారు. వాసవ్య నర్సింగ్ హోంలో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో "స్లీప్ ఆప్నియా" అంశంపై ప్రసంగించిన ఆయన, ఈ వ్యాధి ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుందని వివరించారు. నిద్రలో గొంతు మార్గం మూసుకుపోవడం వల్ల వచ్చే అబ్స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా ఒకటి కాగా, మెదడు శ్వాస నియంత్రణలో లోపం కారణంగా కలిగే సెంట్రల్ స్లీప్ ఆప్నియా మరో రకమని తెలిపారు. ఊబకాయం, మెడ చుట్టూ అధిక కొవ్వు, ధూమపానం, మద్యపానం, ముక్కు లేదా గొంతు నిర్మాణ లోపాలు, టాన్సిల్స్ పెరగడం, అధిక వయస్సు వంటి అంశాలు ఈ వ్యాధికి ముఖ్య కారణాలుగా ఆయన పేర్కొన్నారు. బిగ్గరగా గురక పెట్టడం, నిద్రలో శ్వాస ఆగినట్లు అనిపించడం, రాత్రి అకస్మాత్తుగా ఉక్కిరిబిక్కిరి అవుతూ మేల్కొనడం, ఉదయం తలనొప్పి, నోరు పొడిబారడం, పగటి వేళ అధిక నిద్రమత్తు, ఏకాగ్రత లోపం, జ్ఞాపకశక్తి తగ్గడం, చిరాకు, పనితీరు తగ్గిపోవడం వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయని తెలిపారు. సమయానికి చికిత్స చేయకుండా వదిలేస్తే అధిక రక్తపోటు, గుండెజబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిస్ వంటి సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. స్లీప్ ఆప్నియా నిర్ధారణకు స్లీప్ స్టడీ ముఖ్యమైన పరీక్ష అని, దీనిలో నిద్ర సమయంలో శ్వాస, ఆక్సిజన్ స్థాయి, గుండె స్పందనలు, మెదడు తరంగాలు నమోదు చేస్తారని వివరించారు. అవసరమైతే హోమ్ స్లీప్ టెస్ట్, ఈఎన్టీ పరీక్షలు, రక్తపరీక్షలు, ఎక్స్రే లేదా ఇతర స్కాన్లు కూడా చేస్తారని చెప్పారు. చికిత్సలో మొదట జీవనశైలిలో మార్పులు ముఖ్యమని, బరువు తగ్గడం, ధూమపానం--మద్యపానం మానేయడం, పక్కకు తిరిగి నిద్రపోవడం వంటి చర్యలు ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. తీవ్రమైన అబ్స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియాలో సీపీఏపీ థెరపీ అత్యంత ప్రభావవంతమైన చికిత్సగా ఉంటుందని పేర్కొన్నారు. కొందరికి ముక్కు--గొంతు మార్గాలను విస్తరించే ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులు కూడా ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. స్లీప్ ఆప్నియాను నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయంలో వైద్యుల సలహా తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని, ఆరోగ్యకరమైన నిద్రే ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. గురకను చిన్న సమస్యగా కాకుండా ఒక హెచ్చరికగా భావించి ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురు తమ సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# మొక్కలు నాటడం అందరి బాధ్యత

- మొక్కలు నాటిన రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సభ్యులు తదితరులు..




**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :**శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ మరియు ఆదిత్య డిగ్రీ కాలేజీ వాళ్ళతో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ఏలూరు రోడ్ లోని హోసన్నా మందిరం వీధిలో సుమారు 40 మొక్కలు వరకు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ వై. నాగేశ్వరావు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణ మూర్తి, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ బలుసు శంకర రావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జాస్తి ఉమామహేశ్వర రావు, ఆదిత్య కాలేజీ ప్రిన్సిపల్ ఎం రవీంద్ర బాబు, ఎన్ఎస్ఎస్ చైర్ శరత్ చంద్ర, లైబ్రరీయన్ సారధి మరియు 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత క్లబ్ ప్రెసిడెంట్ & అసిస్టెంట్ గవర్నర్ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలనీ అన్నారు. మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందడమే కాకుండా సకాలంలో వర్షం కురుస్తుందన్నారు.

# చేయాల్సింది ప్రాయశ్చిత దీక్ష : బూరగడ్డ శ్రీకాంత్

- జగన్‌పై గుడివాడ జనసేన శ్రేణుల అగ్రహం..



**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి చేయాల్సింది ఐదేళ్లలో చేసిన ఆరాచకాలకు ప్రాయశ్చిత దీక్షలు తప్ప పరామర్శలు కాదని గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ చెప్పారు. శనివారం ఉదయం గుడివాడ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ లడ్డు కల్తీ విషయం మభ్యపెడతానికే వైస్ జగన్ అనవసరమైన యాత్రలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. జగన్ పరామర్శించడానికి అంబటి రాంబాబు, జోగి రమేష్ ఏమైనా స్వాతంత్ర సమరయోధుల అని ప్రశ్నించారు. కల్తీ లడ్డు విషయమై సిబిఐ ఇచ్చిన రిపోర్ట్ అసలు నెయ్యిలేదని సింథటిక్ పదార్థాలు కలిపి కల్తీ చేశారని చెప్పి నిరూపించింది. వై వి సుబ్బారెడ్డి కూడా కల్తీ జరిగిందని ఒప్పుకున్నాడు. లడ్డు కల్తీ విషయం పక్కదోవ పట్టించడానికి అంబటి రాంబాబు జోగి రమేష్ విషయం పైకి తీసుకొచ్చిన వైఎస్ జగన్.. పైగా కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న వైయస్ జగన్.. ఇప్పటికైనా తప్పు తెలుసుకుని భారత దేశంలో ఉన్న 100 కోట్ల పైగా హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి తప్పు ఒప్పుకొని ప్రాయశ్చిత్తం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు అందరికీ ప్రసాదంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, గుడ్లవల్లేరు మండల పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, వడ్లమన్నాడు పిఏసిఎస్ అధ్యక్షులు అడపా బాబి వేమూరి త్రినాధ్, సాయన రాజేష్, బుడమా రాజు, రామిశెట్టి మురళి, అడపా విశాల్, సుంకర వెంకట్, వైస్సార్, షేక్ మీరా షరీఫ్, సాయిపవన్, సీతారాం, షేక్ నాగూర్, తూము వెంకట రత్నం, లోయ రాజా, జబి ఖాన్, కొండా, వీర మహిళలు నాగమణి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వాసవీ క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ ప్రమాణ స్వీకార మహోత్సవం -2026..

- వాసవీ క్లబ్ వనిత విదర్భపురి -గుడివాడ అధ్యక్షురాలిగా వేముల అనసూయ..





**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు జరిగిన వాసవి క్లబ్ వనిత విదర్భపురి ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మామిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత క్లబ్ గవర్నర్ మాట్లాడుతూ వాసవీ క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ వారీ సేవా కార్యక్రమాలను ఎంతగానో ప్రశంసించారు. ముఖ్యంగా ప్రెసిడెంట్ అనసూయ టీము సభ్యులు ఉత్సాహంగా నిర్వహించారనీ అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ధ్వజస్తంభ ప్రతిష్టకు విరాళాలు మరియు పేద విద్యార్థికి ఎనిమిది వేల రూపాయలు ఇవ్వడం అలాగే ఎస్పిఎస్ స్కూల్ కి 5 లైట్లు 2 ఫ్యాన్లు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తొలుత 2026 అధ్యక్షురాలు వేముల అనసూయ, కార్యదర్శిణి దివ్వెల ఉషారాణి మరియు కోశాధికారి పెనుగొండ ఝాన్సీలక్ష్మీ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మోహన్ బాబు, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ జిల్లా సుధారాణి మరియు కమిటీ సభ్యులు తాతా రజిని మాజీ ప్రెసిడెంట్స్ శేగు భవిత, గోళ్ళ మధులత, రవ్వ గిరిజాదేవి, రవ్వ శాంతి, కొత్త జ్యోతి, తాతా పద్మలత, చలువాది సురేఖ మరియు క్లబ్ జోన్ పర్సన్ టంగుటూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అందరికీ శుభాభినందనలు తెలియజేశారు.

# శ్రీ స్వామి వార్కి వెండి బిల్వపత్రముల మాల బహుకరణ

- దాతలను ప్రత్యేకంగా అభినందించిన ఈ.ఓ. గోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ & సభ్యులు..



**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకర పురంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానమునకు గుడివాడ వాస్తవ్యులు మాగులూరి వెంకట రామ దుర్గా ఫణి కుమార్ - శ్రీమతి అంజనాదేవి దంపతులు శ్రీ స్వామివారికి అలంకరణ నిమిత్తం సుమారుగా నూట పద్దెనిమిది గ్రాముల నాలుగు వందల ముప్పై ఏడు మిలిగ్రాముల 000-118-437 వెండి బిల్వ పత్రముల మాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు అర్చక స్వామి శ్రీ లంక గిరిచందుల సమక్షంలో సమర్పించి ఉన్నారు. ఈ క్రమంలో దాతలకు దేవస్థానం యందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి వేదమంత్రో చరణ ద్వారా ఆశీర్వచనముతో శ్రీ స్వామివారి శేష వస్త్రములు అందించి ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్, ధర్మకర్తల మండలి సభ్యులు విరాళ దాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు.

# ప్రజల మనోభావాలను దెబ్బతీసిన జగన్ క్షమాపణలు చెప్పాలి..

-టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు



**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి కోట్ల మంది హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని క్షమాపణ చెప్పాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక సత్యనారాయణపురం లోని స్వగృహంలో దింట్యాల రాంబాబు వైసిపి కుట్రలపై మీడియాతో మాట్లాడారు. చేసిన తప్పులకి ప్రాయశ్చిత్త పడాల్సింది పోయి నిస్సిగ్గుగా జగన్ ఆయన పార్టీ నేతలు మాట్లాడడం దారుణమని మండిపడ్డారు. వైసీపీ నేతల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, ప్రజాక్షేత్రంలో తిరస్కారానికి గురైన వారిలో మార్పు రాకపోవడం శోచనియమన్నారు.

# స్వామి వివేకానంద సేవాసమితికి నూతన కార్యవర్గం

**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** శ్రీ స్వామి వివేకానంద సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉరిటీ రామారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 2026 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సింగవరపు ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా, పులివర్తి ఉమా నాగేశ్వరరావు, కోశాధికారిగా కరణం దేవి, వరప్రసాద్ ఉపాధ్యక్షులుగా కొలుసు వెంకట శివకుమార్ గుడివాక తాతేశ్వరరావు, చింతా దుర్గా రామకృష్ణ జాయింట్ సెక్రెటరీగా పల్లపు అనిల్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దేసువెంకట సత్యనారాయణ, ఆదిరాజు వెంకటేశ్వరరావు లను ఎన్నుకోవడం జరిగింది. స్వామి వివేకానంద సిద్ధాంతాలను వివిధ కార్యక్రమాలు ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందిస్తూ తెలపడం జరిగింది.

# చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే: షర్మిల

**విజయవాడ, ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు.

# పెదఎరుకపాడు స్మశాన వాటిక అభివృద్ధికై కమీషనర్‌కు వినతి



**గుడివాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక 25వ వార్డు పెద్ద ఎరుకపాడు స్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ పెద్ద ఎరుకపాడు పెద్దలు, స్థానిక నివాసితులు జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను శ్రీకాంత్ మరియు స్థానికులు వివరించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా, పెద్ద ఎరుకపాడు స్మశాన వాటిక సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని శ్రీకాంత్ అన్నారు. ఎమ్మెల్యే రాము మరియు అధికారులు స్పందించి స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభించాలని స్థానిక పెద్దలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శుభంకర మానవ మహోదయ క్షేత్రం వ్యవస్థాపకుడు రామిశెట్టి మురళి మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో రమాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి కూడా పూలదండలు వేసి ఘనంగా దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన స్వీయ రచన "థాట్స్ ఆన్ పాకిస్తాన్" అనే పుస్తకంలో తమ అర్థాంగి రమాబాయి తనకు ఎలా అండగా నిలిచారు అనే విషయాలను వ్రాచారని ఆమె స్వచ్ఛమైన వ్యక్తిత్వం ఆమె ధైర్యం మరియు బాధలను భరించడానికి సంసిద్ధత తదితరాలను ఆయన గుర్తు చేసుకున్నారని తెలియజేశారు. వారి జీవితం ప్రారంభం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ఆమె మద్దతునిచ్చారని విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించమని ఆమె ప్రోత్సహించడం జరిగింది అన్నారు. ఆమె అన్ని విషయాలలో మద్దతుగా ప్రముఖంగా నిలిచారన్నారు. ఆయన ఉన్నత విద్యను అభ్యసించి సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఆయన పోరాడినప్పుడు ఆమె వెన్నంటి ఉన్నారని కాల గమనంలో జీవితంలో భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి గా నిరూపణ సమయానికి ఆయన జీవితంలో రమాబాయి అంబేద్కర్ పాత్ర చాలా ప్రతిభావంతమైనదని ఆయన నిజమైన సామర్థ్యంను గ్రహించడంలో ఆమె ఆయనకు వెన్ను దన్నుగా సహాయపడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. నివాళులర్పించిన వారిలో దళిత బహుజన ఐక్యవేదిక కార్యదర్శి కొండా రాజకుమార్, డాక్టర్ విజయ్, గొర్రె లాజర్, పల్లెపాం లక్ష్మయ్య, సిపిఎం నాగరాజు, సిపిఎం మేకల జ్ఞాన రత్నం, ఎంపీపీ గద్దల మల్లయ్య, పిల్లి రాజేష్, జయకర్, వెంకటస్వామి, సూరి రాజు, ధనరాజు ఇండియన్ గ్యాస్ డీలర్ పి శ్రీనివాసరావు, చిరంజీవి,ముంగా జయరాజు, మల్లయ్య స్వామి, బీసీ సంఘ నాయకులు సానశీ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# లాభాపేక్ష లేకుండా పుట్టి పెరిగిన ఊరిలో కళాశాలను నిర్మించడం అభినందనీయం -ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

● యల్.బి.ఆర్.సి.ఇ లో ఘనంగా 28వ వార్షికోత్సవ వేడుకలు ● ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు











**మైలవరం,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** లాభాపేక్ష లేకుండా పుట్టి పెరిగిన ఊరిని మర్చిపోకుండా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించడం అభినందనీయం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు కొనియాడారు.స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు,గౌరవ అతిధిగా శిరీష పమ్మి , కన్సల్టింగ్ ప్రాక్టీస్ డైరెక్టర్ ,ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ విచ్చేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ మైలవరం పరిసర గ్రామలనుంచి వేల మంది విద్యార్థులు చదువుకోవటానికి అవకాశం కల్పించిన లకిరెడ్డి బాలిరెడ్డి ని, వారి కుటుంబాన్ని ప్రస్తుతిస్తూ వారికి ఎల్లపుడూ తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థిని, విధ్యార్థులు టెక్నాలజీలో వచ్చే మార్పులకనుగుణంగా తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని, ఉద్యోగాలు కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాంక్షిశీచారు.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బాలిరెడ్డి మాతృ భూమి ని మరువకుండా ఆయన స్వగ్రామమైన వెల్వడం గ్రామానికి కు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమ న్నారు.

**కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలి:** శిరీష పమ్మి కన్సల్టింగ్ ప్రాక్టీస్ డైరెక్టర్ ,ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారు ప్రసంగిస్తూ విద్యార్థిని, విధ్యార్థులు చదువుతో పాటు వివిధ రకాల సర్టిఫికేషన్ కోర్సులను నేర్చుకోవాలని , కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. క్వాలిటీస్ నేర్చుకోవాలని, దానిని సరైన రీతిలో ప్రదర్శించగలిగినపుడే తమ లక్ష్యాన్ని చేరుకోగలరని మరియు జీవితంలో ఒకసారి ఓడిపోయిన తట్టుకొని నిబడగలగాలని తెలుపుతూ తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల్ని ఉదహరించారు.

**తల్లితండ్రుల శ్రమను గుర్తించి వారికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి:** తల్లితండ్రుల శ్రమను గుర్తించి,అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని కళాశాల కు మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని కళాశాల కో ఫౌండర్ మరియు హానరరీ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాష రెడ్డి విద్యార్థులకు సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండి , మంచి క్రమశిక్షణతో ఉంటే తద్వారా జీవితంలో రాణించగలరని అన్నారు.

**పోటీ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన స్కిల్స్ ను తయారు చేసుకోవాలి:** నేటి పోటీ ప్రపంచంలో రాణించడాని కి అవసరమైన స్కిల్స్ ను తయారు చేసుకోవా లని కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన తన కుమారులను లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి కళాశాల లోని వారందరికీ పరిచయం చేశారు. కళాశాలలోనే వివిధ పోటీలలో పాల్గొని సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. క్యాంపస్ లోనే ఉద్యోగ ప్రయత్నాలలో సఫలం కావాలని కోరారు. కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పర్చుతామ ని తెలిపారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:** కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కేరళ విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహుతులను ఎంతగానో అలరించారు.విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతు లు మరియు మెరిట్ విద్యార్థులకు ప్రశంసాపత్రా లు అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు జి.శ్రీనివాస రెడ్డి , లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి , గోగులమూడి సాంబశివా రెడ్డి , సచ్చిదానందం, ఎస్.వి.నివృత రావు , ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్, యస్.వి.యస్.దేవస్థానం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, పాల్గొన్నారు.చివరిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా .రమేష్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

# ఫిబ్రవరి 12 నుంచి 22 వరకు కాటమరాజు జన్మదినోత్సవాన్ని వైభవంగా జరుపుకుందాం..

● యాదవ బంధువులకు పిలుపునిచ్చిన కాటమరాజు దేవస్థానం ముఖ్య బాధ్యులు పి.ఎల్.పి.యాదవ్





**నంద్యాల,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** నంద్యాల జిల్లా, నంద్యాల పట్టణంలోని రైతు నగరం సమీపంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ కాటంరాజు స్వామి వారి యొక్క విగ్రహాన్ని శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ మరియు నంద్యాల స్థానిక యాదవ్ సంఘ నాయకులు నాగన్న యాదవ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ యాదవ్ ఉత్తేజ్ యాదవ్ లు సందర్శించారు. విజయనగరం జిల్లా, ఎలమంచిలి మొదలుకొని అనేక ప్రాంతాలు సంచరిస్తూ శ్రీశైలం నల్లమల అడవి ప్రాంతాలతో పాటు నంద్యాల, తిరుపతి లతోపాటు తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో కూడా తిరిగినటువంటి ఆనవాళ్లు ఉన్న శ్రీ కాటంరాజు ఆనవాళ్లు నంద్యాల ప్రాంతంలో కూడా ఉండటం ఎంతో సంతోషాన్ని కలిగించిందనీ ముఖ్య నేత పి.ఎల్.పి. యాదవ్ పేర్కొన్నారు. శనివారం కాటమరాజు ఆలయాన్ని సందర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి.ఎల్.పి. తెలియజేశారు. ఫిబ్రవరి నెల 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల యాదవులు కాటంరాజు దేవాలయాలతో పాటు, చిత్రపటాలను ఏర్పాటు చేసుకొని కాటమ రాజు జన్మదిన నిర్వహించాలని ఆయన కోరారు. ఈ నెలలో జరగనున్నటువంటి శ్రీ కాటమరాజు స్వామి యొక్క జన్మదినం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి స్వామి వారి యొక్క ఆలయాల సందర్శనకు నడుం బిగించినటువంటి యాదవ సోదరులందరికీ కూడా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచ చరిత్రలో తన పశుసంపదను రక్షించుకోవడం కోసం యుద్ధం చేసినటువంటి మహనీయుడు కాటకోటేశ్వర స్వామి యొక్క అంశతో జన్మించినటువంటి శ్రీ కాటమరాజు స్వామి వారి యొక్క చరిత్రను యాదవులు, యాదవ భక్తులందరూ కూడా సంపూర్ణంగా తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి నెలలో జరగనున్నటువంటి శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం యొక్క తిరునాళ్ల పెద్ద హరివీడు మండలంలోని, గుణం చర్ల గ్రామ, మార్కాపురం జిల్లాలో నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. ఈ తిరుణాల ప్రతి సంవత్సరం తెల్లవారితే ఉగాది పండుగ అన్నప్పుడు నిర్వహిస్తున్నామని గత 700 సంవత్సరాల కు పైగా ఇక్కడ తిరునాళ్ల జరుగుతున్న ఆనవాళ్లు చరిత్ర ద్వారా తెలుసుకుందామని ఎంతోమంది చరిత్రకారులు రచించినటువంటి తమ పుస్తకాల ద్వారా తెలుగు ప్రజలందరూ కూడా యాదవులతో పాటు మిగతా భక్తులు చరిత్రను పలువురికి తెలియజేసే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా అల్లంరాజు కోరారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు ప్రాంతంలో కూడా శ్రీ కాటమరాజస్వామి యొక్క ఆనవాళ్లు ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి యాదవ సోదరులు భక్తులు తమకు తెలిసినంతవరకు పురావస్తు శాఖ వారితో సంప్రదింపులు జరిపి ఆలయంలో ఉన్నటువంటి శిలల యొక్క వయస్సును నిర్ధారించే విధంగా ప్రయత్నం చేయాలని కూడా వారు ఇరువురు కోరారు. అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి భక్తులందరూ కూడా సుమారు లక్షన్నర మందికి పైగా మార్చి 18వ తేదీన జరగనున్నటువంటి కాటమరాజు తిరునాళ్లకు విచ్చేయుచున్నారని వారికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. కర్ణాటక తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చే వేలాదిమంది మహిళా భక్తుల కోసం ప్రత్యేకమైనటువంటి వసతులను ఏర్పాటు చేస్తున్నామని సుమారుగా రెండు లక్షల వరకు చేరే భక్తుల సంఖ్యకు అనుగుణంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని కూడా వారు తెలియజేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎడిషన్ బాబు ఆధ్వర్యంలో ఆలయం వద్ద 30 లక్షల రూపాయల వ్యయంతో బయోలెట్టిన్లను స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ఏర్పాటు చేయనున్నామని వారు తెలియజేశారు. ఈరోజు నంద్యాల కాటంరాజు దేవస్థాన దర్శనాన్ని కోసం వచ్చినటువంటి వారు ఇరువురిని ఆహ్వానించిన నాగన్న యాదవ్ శ్రీనివాస్ యాదవ్ లకు తమకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నంద్యాల ప్రాంతంలో ఉన్నటువంటి యాదవ సోదరులందరూ కూడా కాటమరాజు జన్మ దినోత్సవం సందర్భంగా తప్పనిసరిగా రైతు నగరం, నంద్యాలలో ఉన్నటువంటి శ్రీ కాటమరాజు ఆలయాన్ని సందర్శించాలని వారు పిలుపునిచ్చారు

# లాబ్ టెక్నీషియన్స్ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం



**కాకినాడ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** స్థానిక ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కాకినాడ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా మీసాల సూర్య శంకరరావు, సహాయ ఎన్నికల అధికారిగా కిషోర్, ఎన్నికల పరిశీలకులుగా ఆర్వీఎస్ఎన్ మూర్తి, వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నరసింహనాయక్, ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహనరావు, సహాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి పి. మూర్తిబాబు, జిల్లా కోశాధికారి పద్మ మీనాక్షి తదితరులు అభినందించారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షునిగా సప్పా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శిగా సీహెచ్ లోవరాజు, అసోసియేట్ అధ్యక్షునిగా అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా వి ఎల్ ఎస్ ఎం కుమార్, ఆంజనేయశర్మ , కేపీ నాయుడు, పీ శ్రీనివాస్, కే రాజు, వి.ప్రసన్న కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాగేశ్వరరావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా వసంత బాల, కోశాధికారిగా రత్నకుమారి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా వినోద్, లక్ష్మీకాంత్, త్రిమూర్తులు , విష్ణుచక్రం, సత్యనారాయణ, ఈసీ మెంబర్లుగా సతీష్ కుమార్ , వి.సురేష్, శుభకర్ , బాలసుబ్రమణ్యం, అనూష, జీ సురేష్ తోపాటు గౌరవ అధ్యక్షునిగా రాంబాబు ఎన్నికయ్యారు.

# శాస్త్రోక్తంగా శ్రీ బద్రావతీ సమేత శ్రీ భావనా ఋషి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం ప్రారంభం..



**చల్లపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :**చల్లపల్లి మండలం, లక్ష్మీపురం శివారు శివరామ దుర్గాపురం (పద్మ శాలి పేట) లో వేంచేసియున్న శ్రీ బద్రావతీ సమేత శ్రీ భావనా ఋషి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం సుముహూర్తంలో కలశ స్థాపన, దీపారాధన, విఘ్నేశ్వర పూజా, పుణ్యాహవచనం, జయాధిహోమం, కత్తికి కంకణం కట్టుట తదితర కార్యక్రమాలు బాపట్ల జిల్లా పేటేరు కు చెందిన దివి మురహరి రావు బ్రహ్మత్వంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.అనంతరం డోలు, సన్నాయి,మేళ తాళాలతో భక్తులు స్థానిక శివాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన రథంపై పులి వాహనంపై ఆశీనులైన కళ్యాణ మూర్తుల ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి సాంప్రదాయ నారసాల నాట్యం విన్యాసాలతో, వీరంగం కళాకారులు , భేతాళ కళాకారులు, కూచిపూడి నాట్య కళాకారుల కళా ప్రదర్శనలతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి, అమ్మ వార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పద్మసాలీ బహోత్తమ సంఘం ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**నేడు స్వామివారి కళ్యాణం..** ఆదివారం స్వాతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశము లో ఉదయం గం 11.21నిలకు సుముహూర్తంలో స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం జరపనున్నారు.అనంతరం భక్తులకు స్వామివారి అన్నప్రసాద వితరణ నిర్వహించేందుకు సంఘం ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులెడుతున్నాయి



**కంకిపాడు/పెనమలూరు,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, తాడిగడప మున్సిపాలిటీ పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనుమోలు ప్రభాకర్ , కంకిపాడు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఉయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు కుటుంబరావు, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి శివరామకృష్ణ, జనసేన నాయకులు తాతపూడి గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దులు బండిలాగా పరుగులు పెడుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృషితో పెనమలూరు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు అభివృద్ధికి ఆరున్నర కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో కనీసం గుంటలు కూడా పుడచలేదు , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల్లో గుంటలేని రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం నిర్మించింది అన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అహర్నిశలు శ్రమించి 100 కోట్లతో అభివృద్ధి పనులు చేశారు. ఒక్క తాడిగడపలోని 54 కోట్లు నిధులతో ప్రధాన రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రాష్ట్రంలోనె పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, సుచెరిత, దేవినేని రాజా, పీతా గోపీచంద్, ఎస్ రంగారావు, కోయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ముంజులూరు టోల్ గేటు వద్ద రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని... తొక్కేసిన గుర్తుతెలియని వాహనాలు...



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 7 (వార్తాప్రభ) :** 216 జాతీయ రహదారిపై బంటుమిల్లి మండలం ముంజులూరు టోల్ ప్లాజా సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం మండలం గిలకల దిండి గ్రామానికి చెందిన మోకా శివశంకర్ (40) ముంజూరు టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం శరీరం తునా తునకలై తల ఒక్కటి మాత్రమే మిగిలి ఉంది. ఈ సంఘటనపై స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మోక శివశంకర్ కృత్తివెన్ను మండలం పోడు గ్రామం తన అత్తవారి ఊరు కావడంతో భార్యను అత్తవారింటి దగ్గర దింపి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. టోల్ ప్లాజా వద్దకు వచ్చేసరికి వాహనం ఆగిపోవడంతో నడుచుకుంటూ వెళుతూ రోడ్డుపైన పడిపోయాడని దీంతో అటుకు వెళుతున్న వాహనాలు అతని పైనుంచి వెళ్లి ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున ఆయన పక్కకు లాగినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతదేహం మొక్కలు ముక్కలుగా అయిపోయి ఆ ప్రదేశమంతా భయానకంగా తయారయింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# హోప్ ఐలండ్-కాకినాడకు ప్రకృతి ఇచ్చిన అమూల్య వరం

## ప్రకృతి సృష్టించిన అద్భుత ద్వీపం






ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడ తీరానికి సముద్ర మధ్యలో ప్రకృతి అద్భుతంగా నిలిచిన ద్వీపమే హోప్ ఐలండ్. కాకినాడ సముద్ర తీరానికి బంగాళాఖాతం సుమారు 9 కిలోమీటర్ల దూరంలో, దాదాపు 16 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్న ఈ ఇసుక ద్వీపం గత రెండు శతాబ్దాలుగా గోదావరి నది తీసుకొచ్చిన ఇసుక మేటతో ఏర్పడింది. సముద్రం ఒడిలో పుట్టిన ఈ ద్వీపం కాకినాడకు ప్రకృతి ఇచ్చిన రక్షణ కవచంగా నిలుస్తోంది.

**వాతావరణ పరిస్థితులు - సహజ రక్షణ గోడ..** హోప్ ఐలండ్ సముద్రతీర వాతావరణాన్ని కలిగి ఉంటుంది. వేసవిలో సముద్ర గాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. శీతాకాలంలో మృదువైన చల్లదనంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. ముఖ్యంగా తుఫానులు, భారీ అలలు సంభవించినప్పుడు ఈ ద్వీపం సహజ గోడలా పనిచేసి కాకినాడ నగరాన్ని, పోర్టు ప్రాంతాన్ని తీవ్ర నష్టాల నుంచి కాపాడుతుంది. అందుకే హోప్ ఐలండ్‌ను "ప్రకృతి నిర్మించిన బ్రేక్‌వాటర్"గా పిలవడం సముచితం.

**పర్యావరణ పరంగా హోప్ ఐలండ్ ప్రత్యేకత..** హోప్ ఐలండ్ ఒక ఝుఅం ూజుాఢ (ఇసుక ద్వీపం). సముద్రపు అలలు, గోదావరి నది ప్రవాహం కలిసి ఈ భూభాగాన్ని సృష్టించాయి. ఈ ద్వీపం కాకినాడ తీరాన్ని సముద్ర ధాటికి గురికాకుండా కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక్కడ ఉన్న గోదావరి పాయింట్ ప్రాంతం నుంచి సముద్రం--నది సంగమాన్ని,పోర్టు ప్రవేశాన్ని స్పష్టంగా వీక్షించవచ్చు. పర్యావరణ పరంగా ఇది అత్యంత సున్నితమైన ప్రాంతం.

**జీవవైవిధ్యం-ప్రకృతి సంపదకు నిలయం..** కోరింగా వన్యప్రాణి అభయారణ్యానికి సమీపంలో ఉండటంతో హోప్ ఐలండ్ జీవవైవిధ్యానికి అద్భుత ఆశ్రయంగా మారింది. ఇక్కడ మడ అడవులు, చిత్తడి నేలలు,చిన్న సరస్సులు ఉన్నాయి. పీతలు, చిన్న చేపలు, జలచరాలు, తీర ప్రాంత పక్షులు, వలస పక్షులు పెద్ద సంఖ్యలో కనిపిస్తాయి. శీతాకాలంలో విదేశాల నుంచి వచ్చే పక్షులతో ఈ ద్వీపం మరింత కళకళలాడుతుంది.

**ఆలివ్ రిడ్లీ తాబేళ్లకు సురక్షిత నిలయం..** హోప్ ఐలండ్‌కు ఉన్న మరో గొప్ప విశిష్టత ఒలివ్ రిడ్లీ తాబేళ్ల గుడ్ల పెట్టే ప్రాంతంగా గుర్తింపు పొందడమే. ప్రతి సంవత్సరం డిసెంబర్ నుంచి మార్చి నెలల మధ్య ఈ అరుదైన తాబేళ్లు తీరానికి వచ్చి ఇసుకలో గుడ్లు పెడతాయి. ఇది ప్రకృతి సమతుల్యతకు ఎంతో కీలకమైన ప్రక్రియ.

**తాబేళ్ల సంరక్షణలో అటవీ శాఖ కీలక పాత్ర..** ఒలివ్ రిడ్లీ తాబేళ్ల రక్షణకు అటవీ శాఖ విశేష కృషి చేస్తోంది. గుడ్లు పెట్టే ప్రాంతాలను గుర్తించి రక్షిత మండలాలుగా ప్రకటించడం, రాత్రి గస్తీ బృందాలను ఏర్పాటు చేయడం, తాబేళ్ల గుడ్లను సురక్షిత హాచరీలకు తరలించడం వంటి చర్యలు చేపడుతోంది. పర్యాటకుల నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం, స్థానిక మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అటవీ శాఖ ప్రకృతి పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కృషి ఫలితంగా వేలాది తాబేళ్లు సురక్షితంగా సముద్రంలోకి చేరుతున్నాయి. తాబేళ్లు పెంపకం , తాడిచెట్లు పెంపకం లోను జిల్లా అటవి శాఖాధికారి ఎన్.రామచంద్ర రావు, ఫారెస్టు రేంజర్ ఎస్.ఎస్.ఆర్ వర ప్రసాద్, అటవి శాఖ సిబ్బంది కృషి అభినందనీయం.

**టూరిజం - ప్రకృతి ఒడిలో..** కాకినాడ నుంచి బోటు ప్రయాణం ద్వారా సుమారు 20--30 నిమిషాల్లో హోప్ ఐలండ్ చేరుకోవచ్చు. ఇక్కడి విస్తారమైన ఇసుక తీరాలు, నిశ్శబ్ద వాతావరణం, సముద్ర అలల శబ్దం పర్యాటకులకు అపూర్వమైన ప్రశాంతిని అందిస్తాయి. ఫోటోగ్రఫీ, ప్రకృతి వీక్షణ,పిక్నిక్‌కు ఇది అద్భుత గమ్యం.

**జీవన విధానం -- సముద్రంతో సహజ అనుబంధం..** హోప్ ఐలండ్‌లో కొద్ది మత్స్యకార కుటుంబాలు నివసిస్తూ చేపల వేటపై ఆధారపడి జీవిస్తుంటాయి. వారి జీవనశైలి ప్రకృతితో మమేకమై ఉంటుంది. చిన్న గ్రామ జీవితం, పరస్పర సహకారం,సముద్రంపై ఆధారపడిన సంప్రదాయ జీవన విధానం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.

**ప్రభుత్వం చేయవలసిన కృషి..** హోప్ ఐలండ్‌ను భవిష్యత్ తరాలకు కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.ఎకో–టూరిజం అభివృద్ధి,ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం,పరిశోధనా కేంద్రం ఏర్పాటు, తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక నిధులు, విద్యార్థులకు పర్యావరణ అవగాహన శిబిరాలు, తీరప్రాంత హరితవనం విస్తరణ వంటి చర్యలు అత్యవసరం.



**ముగింపు..** హోప్ ఐలండ్ ఒక ద్వీపం మాత్రమే కాదు.ఇది కాకినాడకు రక్షణ కవచం, జీవవైవిధ్యానికి ఆశ్రయం, ప్రకృతి ప్రేమికులకు ప్రశాంతతకు ఆలవాలం. ప్రకృతి ఇచ్చిన ఈ అమూల్య వరాన్ని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. హోప్ ఐలండ్ మన గర్వకారణం... మన భవిష్యత్తు.

**-కేసరి శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త,ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188